జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 16 సంచిక 127 విశాఖపట్నం శనివారం 30 డిసెంబరు 2023 8 పేజీలు వెల : 5.00







# జగనన్న విద్యాదీవెన నిధులు విడుదల



## ఒంటరిగా పోటీ చేసే సత్తాలేని నేత ఒకరు.. ప్యాకేజ్ స్టార్ మరొకరు.. వీళ్లా నేతలు

## పవన్, చంద్రబాబు పై విరుచుకుపడ్డ జగన్

భీమవరం: మన రాష్ట్రంలో పిల్లలు గొప్పగా చదవాలని విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. జగనన్న విద్యాదీవెన పథకం కింద పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో భాగంగా 2023–24 విద్యా సంవత్సరంలో జూలై–సెప్టెంబర్ త్రైమాసికానికి సంబంధించి అర్హులైన 8,09,039 మంది విద్యార్థులకు రూ.584 కోట్ల నిధులను పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో సీఎం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం వైయస్ జగన్ మాట్లాడుతూ, ఒకరు అధికారంలో ఉన్నప్పుడు జనాలకు మంచి చేయని వ్యక్తి. మరొకరు ఆ వ్యక్తికి కొమ్ము కాసే వ్యక్తి. ఈ ఇద్దరు ఇప్పుడు ఏకమై ప్రజల్ని వంచించేందుకు సిద్ధం అయ్యారంటూ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన పవన్ కల్యాణ్‌లపై ధ్వజమెత్తారు. జనసేన – టిడిపిలపై మాట్లాడుతూ పద్నాలుగేళ్లు ఏళ్లు పాలించిన వ్యక్తి చేసిన మంచి చెప్పి ఓట్లు అడగాలి. అమ్మ ఒడి కంటే మెరుగైన పథకం అమలు చేసి ఉంటే.. అది చెప్పి ఓట్లు అడగాలి. ఇప్పుడు అమలు చేస్తున్న వాటి కంటే మెరుగైన పథకాల్ని అమలు చేసి ఉంటే వాటి గురించి చెప్పి ఓట్లు అడగాలి. ఆయన పాలించిన 14 ఏళ్లు ఏం చేశారో చెప్పని వ్యక్తి.. పాదయాత్ర ముగింపు సభలో మాత్రం మాట్లాడాడు. కానీ, కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు ఏ గ్రామమైనా చూసుకోండి. గ్రామ సచివాలయం పెట్టింది ఎవరంటే జగనే గుర్తొస్తాడు. వలంటీర్ వ్యవస్థతో ఒకటో తేదీన మీ ఇళ్లకే పెన్షన్ అందిస్తోంది మీ జగన్. గ్రామస్థాయిలోనే విలేజ్ క్లినిక్‌లు పెట్టింది మీ జగన్. పౌర సేవల్ని తెచ్చింది మీ జగన్. పొదుపు సంఘాలకు జీవం పోసిందెవరంటే గుర్తొచ్చేది మీ జగన్. అక్కాచెల్లెళ్లకు సున్నా వడ్డీ రుణాలు ఇస్తోంది మీ జగన్. బాబు కంటే మూడు రెట్లు పథించన్ పెంచింది ఎవరంటే గుర్తొచ్చేది మీ జగన్. ఇంతకన్నా మంచి చేసి ఉంటే అది చెప్పి ఓట్లు అడగాలి అంటూ పవన్, చంద్రబాబుకు క్లాస్ పీకారు జగన్.

భార్యలను మార్చేవాళ్లకు ఓట్లు వేయవద్దు..

పక్క వ్యక్తిని ముఖ్యమంత్రిని ముఖ్యమంత్రిని చేసేందుకు పార్టీ పెట్టేవారు ఎవరూ ఉండరు. రియల్ లైఫ్‌లో ఏ భార్యతో నాలుగేళ్లు కలిసి ఉండడు. మ్యారేజ్ స్టార్ ఆడవాళ్లను ఆటవస్తువులుగా చూస్తాడు. పెళ్లి అనే సంప్రదాయాన్ని మంట గలిపాడు. ఇప్పటికే ముగ్గురు భార్యాలను మార్చాడు. కార్లను మార్చినట్లుగా భార్యలను మారుస్తాడు. ఇలాంటి వాళ్లను నాయకుల్ని చేస్తే మన ఆడబిడ్డల పరిస్థితి ఏంటి?. ఇలాంటి వాళ్లకు ఓటేయడం ధర్మమేనా?. అంటూ పవన్ పై ఒంటికాలిమీద లేచారు జగన్..

త్యాగరాజుకు , ప్యాకేజ్ స్టార్ కు నమ్మవద్దు ..

చంద్రబాబుకిగానీ, పవన్ కల్యాణ్‌కి గానీ ఒంటరిగా పోటీ చేసే సత్తా లేదు. దత్త పుత్రుడు ఓ త్యాగాల త్యాగరాజు. ప్యాకేజీ కోసం తన వర్గాన్ని త్యాగం చేసిన త్యాగాల త్యాగరాజు. భార్యతో మూడేళ్లు ఉండడు. కానీ, చంద్రబాబుతో 15 ఏళ్ల బంధం కావాలని అంటాడు.

# నేడే ఆల్ తెలుగు ప్రజా పార్టీ ఆవిర్భావ సభ...

విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి): అణగారిన వర్గాలకు రాజ్యాధికారం సాధించాలనే దృఢ సంకల్పంతో, బీసీ ని ముఖ్యమంత్రిని చేయాలనే తలంపుతో, ప్రతీ కుటుంబాన్ని ఆర్థికంగా అత్యున్నత స్థితిలో నిలబెట్టాలని, అవినీతి రహిత పాలన అందించడమే లక్ష్యంగా ప్రజల ముందుకు వస్తున్న ఆల్ తెలుగు ప్రజాపార్టీ ఆవిర్భావ సభ నేడు విజయవాడలోని హ్యాపీ రిసార్ట్లో 10లక్షల సభ్యత్వంతో అట్టహాసంగా నిర్వహించనున్నారు. ఈ సభకు రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్. అంబేద్కర్ మనవడు హాజరు కానుండగా పార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కటికల శివ భాగ్యారావు ప్రజలందరికీ ప్రగతి వరాలు కురిపించనున్నారు. ముఖ్య అతిథులుగా ప్రబుద్ధ రిపబ్లికన్ పార్టీ జాతీయ అధ్యక్షుడు డా. భీమ్ రావ్ యశ్వంత్ అంబేద్కర్, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ ప్రెసిడెంట్, హైకోర్టు అడ్వకేటు బషీర్ అహ్మద్, అభ్యుదయ వాది కలిదిండి విశ్వనాథరాజు, ఆల్ ఇండియా సర్వోదయ కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ ప్రసాద్ గొల్లనపల్లి, అగ్ని(వన్నియ) కులక్షత్రియ జాతీయ అధ్యక్షుడు నాగిడి సాంబశివ రావు, యాదవ కమ్యూనిటీ జె.ఏ.సి స్టేట్ ప్రెసిడెంట్ మద్దుల వెంకట కోటయ్య యాదవ్, యానాది సేవ సంఘము ప్రధాన కార్యదర్శి శ్రీమతి బాదూరు సావిత్రమ్మ, రెల్లి మేధో వేదిక. ఏపీ ఎస్ సి, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ ఉద్యోగులు, ప్రొఫెషనల్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు వడ్డాడి అప్పల రాజు ఐ ఆర్ ఎస్, ద్రవిడదేశం పార్టీ అధ్యక్షుడు వి. కృష్ణారావు యాదవ్, శ్రీమతి వై. సంధ్య, డి.జి.ఎమ్ రిటైర్డ్ ఎచ్.పి.సి. ఎల్‌నేషనల్ జనరల్ సెక్రటరీ (స్నేహ క్లబ్) కె.వి.లు హాజర వుతుండగా పార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కటికల శివ భాగ్యారావు తో పాటు పార్టీ నాయకులు డా.కందుల చందు యాదవ్, డా.పి. పరమశివన్, నమ్మి అప్పారావు యాదవ్, అవుదలపురం బలరాం, ఎస్.కె. కరీముల్లా, బి. రాజేశ్వర రావు, కె. రవి కుమార్, జి. ఉమా మహేశ్వర రావు, ముండ్లపాటి పిచ్చయ్య లు అందరినీ ఆహ్వానించనుండగా, ఈ సభకు పార్టీలో సీనియర్ నాయకులు, సామాజిక కార్యకర్తలు, బహుజన వాదులు, కుల సంఘాల నాయకులు, మహిళా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరు కానున్నారు.




# కొనసాగుతున్న కసరత్తు..

## సీఎం జగన్ క్యాంపు కార్యాలయానికి పలువురు ఎమ్మెల్యేలు

తాడేపల్లి: పలు నియోజకవర్గాల్లో వైసీపీ ఇన్‌చార్జీల మార్పుపై కసరత్తు కొనసాగుతోంది. అధిష్ఠానం పిలుపు మేరకు పలువురు వైసీపీ ఎమ్మెల్యేలు శుక్రవారం తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయానికి వెళ్లారు. సీఎం ఆఫీస్‌కు వెళ్లినవారిలో విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు, మచిలీపట్నం ఎంపీ బాలశౌరి, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి , ఎంపీ మోపిదేవి వెంకటరమణ, విజయవాడ తూర్పు నియోజకవర్గ నేత దేవినేని అవినాశ్ ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే స్థానాల మార్పులపై ముందుగా కోఆర్డినేటర్‌లు, ఆ తర్వాత సీఎంవో అధికారి ధనుంజయరెడ్డితో చర్చిస్తున్నారని తెలుస్తోంది. నేతల అభిప్రాయాలు తెలుసుకుని సీఎం జగన్ ఇన్‌చార్జీలను ఖరారు చేయనున్నారు.






## కేజ్రీవాల్ అభ్యర్థనను తిరస్కరించిన రాజ్యసభ ఛైర్మన్



న్యూఢిల్లీ : పార్లమెంట్ ఎగువ సభలో ఆప్ మధ్యంతర నేతగా రాఘవ్ చద్దాను నియమించాలన్న ఆప్ అభ్యర్థనను రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ తిరస్కరించారు. విజ్ఞప్తిని తిరస్కరిస్తున్నట్లు ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు రాజ్యసభ ఛైర్మన్ లేఖ రాసినట్లు సంబంధిత వర్గాలు శుక్రవారం పేర్కొన్నాయి. పార్లమెంటు (సౌకర్యాలు) చట్టం 1998 లోని గుర్తింపు పొందిన పార్టీల నేతలు మరియు చీఫ్ విప్ నిబంధనలు మరియు దానికింద అమలు చేసిన నిబంధనలకు లోబడి ఈ ఎంపిక ఉంటుంది. ఈ విజ్ఞప్తి చట్టానికి అనుసరించిలేదని, ఇది ఆమోదయోగ్యం కాదని ధన్‌ఖర్ ఆ లేఖలో పేర్కొన్నారు. ఫ్లోర్ లీడర్ సంజయ్ సింగ్ జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నందున రాఘవ్ చద్దాను రాజ్యసభలో ఆప్ తాత్కాలిక నేతగా నియమించాలని ఈ నెల ప్రారంభంలో కేజ్రీవాల్ రాజ్యసభ ఛైర్మన్‌ను కోరారు. నిబంధనలు పేరుతో కేజ్రీవాల్ అభ్యర్థనను ధన్‌ఖర్ తిరస్కరించడంతో.. రాజ్యసభలో ఆప్ నేతగా సంజయ్ సింగ్ కొనసాగనున్నారు.

## కేంద్రం నుంచి నిధులు పొందుతూ సాయం అందలేదంటారా

### జగన్ ను నిలదీసిన పురందేశ్వరి



కాకినాడ :కాకినాడలో జరగిన బిజెపి బూత్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం నుంచి భారీగా నిధులు వస్తున్నప్పటి ఎలాంటి సహాయం అందడం లేదని జగన్ సర్కార్ చెప్పడం సిగ్గుచేటు అన్నారు. కార్యకర్తలను కలవాలని ఈ పర్యటనలు చేస్తున్నానని పేర్కొన్నారు. జిల్లాలలో రాజకీయ పరిస్థితులు తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నానని ఏపీ బీజేపీ చీఫ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతలను నిర్వహిర్తించడం లేదు అని పురంధేశ్వరి ఆరోపించారు. ఇక, రాష్ట్రంలో స్మార్ట్ సిటీ నిధులు డైవర్ట్ చేసే ప్రయత్నం జరుగుతుంది అని అన్నారు. కాకినాడలో పెట్రో కెమికల్ కారిడర్ పెడతామని కేంద్రం ముందుకు వస్తే రాష్ట్రం ముందుకు రాలేదు అని చెప్పుకొచ్చారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ఆమె కోరారు. ఆంధ్ర ప్రదేశ్ లో బీజేపీ అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని పురంధేశ్వరి తెలిపారు.

# ప్రొవిజనల్ సర్టిఫికెట్‌ల పంపిణీ




విజయవాడ, డిసెంబర్, 29.: జర్నలిజం పవిత్ర వృత్తి అని, ఇందులో రాణించాలంటే విషయ పరిజ్ఞానం అవసరమని సి.ఆర్ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీ కొమ్మినేని శ్రీనివాస రావు అన్నారు. గుంటూరులోని నాగార్జున యూనివర్సిటీ ప్రాంగణంలో ప్రో. బాల మోహన దాస్ సెమినార్ హాల్ లో శుక్రవారం జరిగిన జర్నలిజం డిప్లమో పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ప్రొవిజనల్ సర్టిఫికెట్లు, మార్కుల జాబితాలు పంపిణీ కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. జర్నలిస్టులుగా రాణించాలనుకునే వారు రాష్ట్రం ఏర్పాటైన 1953 నుంచి జరిగిన పరిణామాలపై సమగ్ర అవగాహన కలిగి వుండాలని ఆయన అన్నారు. వార్త రాసేటపుడు పాటించాల్సిన కనీస నియమాలను తెలుసుకుని వాటిని పాటించడం ద్వారా విలువలతో కూడిన జర్నలిజంను ఆచరించి చూపాలని ఆయన ఉద్బోధించారు. వార్తను వార్త గా రాయడం, రెండో పక్షం అభిప్రాయాన్ని జోడించి రాయడం, నిజాన్ని నిర్ధారించుకునే ప్రయత్నం చేయడం జర్నలిజం మౌలిక సూత్రాలని ఆయన తెలిపారు. నాగార్జున యూనివర్సిటీ తో కలిసి సి.ఆర్. మీడియా అకాడమీ నిర్వహించిన డిప్లమో ను సద్వినియోగం చేసుకుని జర్నలిజం రంగంలో రాణించాలని ఆయన సూచించారు. ఈ కోర్సు నిర్వహణ లో సహకరించిన వైస్ ఛాన్సలర్ రాజశేఖర్, జర్నలిజం విభాగపు అధిపతి శ్రీమతి డా. అనిత, కోర్స్ డైరెక్టర్ గా వ్యవహరించిన బి. ఆర్. అంబెడ్కర్ యూనివర్సిటీ స్టూడెంట్స్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ శ్రీ ఎల్. వి. కె. రెడ్డిలకు చైర్మన్ కృజ్ఞతలు తెలిపారు. మాటను మించిన ఆభరణం లేదనేది ఆర్యోక్తి అని, పత్రికల్లో రాసేటప్పుడు గాని, ప్రసార మాధ్యమాల్లో పలికే టపుడుగాని, సందర్భోచితంగా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత జర్నలిస్టుల పై ఉందని అధికార భాషా సంఘం చైర్మన్ శ్రీ పి. విజయ బాబు అన్నారు. జర్నలిజం అంటే వ్యూస్ (అభిప్రాయాలను) ను న్యూస్ గా మార్చడం కాదని ఆయన అన్నారు. జర్నలిస్టులు జనం తరవున వకాల్తా తీసుకోవాలని ఆయన సూచించారు. ఫీచర్ జర్నలిజం, ఇన్వెస్టిగేటివ్ జర్నలిజం, లీగల్ జర్నలిజం వంటి అనేక కొత్త కొత్త విభాగాలు వస్తున్నాయని, వాటి పై పట్టు సాధించడానికి నిత్యం చదువుతూ వుండాలని ఆయన కోరారు. సుదీర్ఘ కాలం జర్నలిజం రంగంలో సునిశితత్వం, సున్నితత్వం తో రాణిస్తోన్న మీడియా అకాడమీ చైర్మన్ శ్రీ కొమ్మినేని శ్రీనివాస రావును, సాధారణ జర్నలిస్టుగా ప్రారంభించి, జాతీయ పత్రిక అయిన హిందూ దిన పత్రిక కు రెసిడెంట్ ఎడిటర్ గా ఎదిగిన శ్రీ రెడ్డం అప్పాజీ ను పాత్రికేయులు రోల్ మోడల్ గా భావించాలని ఆయన కోరారు. నాగార్జున యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ. రాజశేఖర్. పి. మాట్లాడుతూ, జర్నలిజం డిపార్టుమెంటు లో ప్రవేశాలు తగ్గు ముఖం పడుతున్న సంగతిని ప్రస్తావించారు. అయితే, జర్నలిజం చాలా సాసహసోపేతమైన వృత్తి అని, ఆయన పేర్కొన్నారు. సమాజం మార్పులను ఎప్పటికప్పుడు ప్రజల దృష్టికి తెన్నూ, సమాజ మూల్యాంకనంలో జర్నలిస్టులు భాగస్వాములవుతారని ఆయన అన్నారు. వార్త రాయడం ద్వారా సాక్ష్యాన్ని నెలకొల్ప గలమని వైస్ ఛాన్సలర్ అన్నారు. విజ్ఞానాన్ని తరతరాలుగా ఒకరినుంచి మరొకరికి అందించే విధానాన్ని తూర్పు దేశాలు పాటిస్తే, పశ్చిమ దేశాలు లిఖిత రూపంగా భద్రపరచి వ్యాపింపచేసే విధానాన్ని అవలంబిస్తాయని ఆయన తెలిపారు. ఇందువల్లే పశ్చిమదేశాలు తూర్పు దేశాల కంటే ముందంజలో ఉన్నాయన్నారు. ఒక జాతి చరిత్ర, సంస్కృతి వంటి అంశాలను వ్రాత రూపంలో భద్రపరిచే విధానాన్ని ప్రపంచ దేశాలన్నీ ఆమోదిస్తాయన్నారు. అందువల్ల రాయడం అనేది వ్యక్తుల్ని, సమాజాల్ని ప్రజ్ఞావంతులుగా మారుస్తాయని అన్నారు. హిందూ దినపత్రిక ఆంధ్ర ప్రదేశ్ రెసిడెంట్ ఎడిటర్ శ్రీ రెడ్డమ్ అప్పాజీ మాట్లాడుతూ ఏ వృత్తిలోనైనా పోటీ పెరిగినప్పుడు అవకాశాలు కూడా పెరుగుతాయని, జర్నలిజం వృత్తి కూడా ఇందుకు మినహాయింపు కాదని అన్నారు. అయితే, క్రమశిక్షణ, నిరంతర కృషి మాత్రమే మనకు మంచి భవిష్యత్తును అందించగలవని ఆయన అన్నారు. వృత్తి నైపుణ్యాన్ని ఎప్పటి కప్పుడు పెంచుకుంటూ నిత్యం నేర్చుకుంటూ వుండే తత్వాన్ని అలవరచుకోవాలని ఆయన సూచించారు. ఆధునిక సాంకేతిక పద్ధతులు నేర్చుకోకుండా, ప్రస్తుత పోటీ ప్రపంచం లో మనుగడ సాగించలేమని ఆయన పేర్కొన్నారు. "ఛాట్ జి పి టి" వంటి సాఫ్ట్ వేర్ లు ఎన్ని వచ్చినా వాటిని పత్రికకు అన్వయించ గలిగేది జర్నలిస్టు మాత్రమే నని , ఇందుకు భాష పై పట్టు సాధించడం ముఖ్యమని ఆయన అన్నారు. ఆధునిక సాఫ్ట్ వేర్ లపై పరిజ్ఞానం, భాష పై పట్టు వున్నా నైపుణ్యమైన జర్నలిస్టులకోసం మల్టీ నేషనల్ కంపెనీలు ఎదురు చూస్తున్నాయన్నారు. కేవలం 2 నుంచి 3 నిముషాలకు పరిమితమైన ప్రభావవంతంగా తమ ఉత్పత్తుల గురించి చెప్పగలగడం పై పారిశ్రామిక సంస్థలు దృష్టి సారించాయన్నారు.






## స్నేహ గ్రూప్ బుక్‌స్టాల్‌ను సందర్శించిన డొక్కా మాణిక్యవరప్రసాద్

విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : పాలిటెక్నిక్ కాలేజీలో లో 34వ బుక్ ఫెస్టివల్ (పుస్తక మహోత్సవం) సందర్భంగా స్నేహ గ్రూప్ ఏర్పాటు చేసిన 58 వ స్టాల్ ను సందర్శించి, డా.బిఆర్.అంబేద్కర్ గారి పుస్తకం తీసుకున్న ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి స్నేహ గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్ తరపున స్టాల్ను ఏర్పాటు చేసి, ప్రధానంగా స్నేహ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను తెలియజేస్తూ, స్టాల్ నందు బహుజన సాహిత్యం ,బహుజన రాజ్యాధికార సాధన కొరకు స్నేహ గ్రూప్ ఆర్గనైజేషన్ చైర్మన్ కృషిని కొనియాడుతూ ,అభినందించినారు.. కార్యక్రమం లో బాపట్ల స్నేహ డిప్యూటీ గవర్నర్ Dr.కాగిత వరప్రసాద్,మాస్టర్ కే.టి వి.బాపట్ల కంటెంట్ ఓనర్ గురజాల.శ్రీనివాసరావు, యర్ర. సత్యనారాయణ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో రాణించాలి

### మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు హ్యూమయూన్ కబీర్



చీరాల, డిసెంబర్ 29, ప్రజాపాలన : కృషి పట్టుదలతో ఆడి, రాష్ట్రస్థాయి లో రాణించాలని, ప్రముఖ క్రీడాకారుడు, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు హ్యూమయూన్ కబీర్ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ అన్నారు. సెయింట్ ఆన్స్ స్కూల్లో జరుగుతున్న ఆడుదాం-ఆంధ్ర కార్యక్రమాన్ని, కబీర్‌తో పాటు, వైయస్సార్ సిపి నాయకులు ఎంతో ఆసక్తిగా తిలకించారు. తొలుత క్రీడాకారులను పరిచయం చేసుకుని, వారిని ప్రోత్సహిం చారు. కార్యక్రమంలో కబీర్‌తో పాటు, వైసిపి నాయకులు చిలుకోటి శ్రీనివాసరావు, మామిడాల సుబ్బారావు, ఎస్‌కె.సుభాని, శివపార్వతి, అడ్మి న్ సతీష్, క్రికెట్ టీమ్ ఉన్నారు.

## వర్మ నాయకత్వంలో వైసిపి నుండి టిడిపిలోకి వరుస వలసల పర్వం



బాపట్ల, డిసెంబర్ 29, ప్రజాపాలన : బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు, తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు కావూరి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో, దరివాద కొత్తపాలెం గ్రామానికి చెందిన 16మంది వైసిపీ నాయకులు, బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ చేతులమీదుగా తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకొని పార్టీ లోకి చేరారు.

**నియోజకవర్గంలో కొనసాగుతున్న వలసల పర్వం**

బాపట్ల నియోజకవర్గ ప్రజలను, కుటుంబ సభ్యులుగా భావించి, టిడిపి ఇంచార్జి నరేంద్ర వర్మ వారికి అండగా నిలుస్తున్న తీరు నచ్చి, రోజు రోజుకు పెరుగుతున్న ప్రజా దరణ, అధికార పక్షం గుండెల్లో గుబులు రేపుతూ, రైళ్లు పరు గెత్తిస్తున్నాయి. వైసిపి నాయకులు సైతం వర్మ వైపే మొగ్గు చూపుతూ, వైసిపి నుండి టిడిపి లోకి వలస వచ్చేస్తున్నారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, నరేంద్ర వర్మ గ్రామాలలో పర్యటి స్తుంటే, అపూర్వ స్పందన లభిస్తోంది. దీనిలో భాగంగా దరివాద కొత్తపాలెం గ్రామానికి చెందిన సుమారు 16 మంది,శుక్రవారం టీడీపీ బాప ట్ల నియోజకవర్గ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో, టీడీపీ లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అధికార పార్టీలో ఉన్న నాయకుడి ప్రవర్తన వలన, విసిగి పోయి విరక్తి చెందామని, టీడీపీ ఇంచార్జ్ నరేంద్ర వర్మ నియోజక వర్గ అభివృద్ధికి పడుతున్న తపన చూసి, నరేంద్ర వర్మ లాంటి నాయకుడే కావాలని, టిడిపిలో చేరామన్నారు. వర్మ నాయకత్వంలో తాము నిబద్ధతతో పార్టీ బలోపేతానికి, టీడీ పీ విజయం కోసం, తమ వంతు శాయశక్తులా కృషి చేస్తామని స్పష్టంచేశారు. కార్యక్రమంలో అక్కల అయ్యప్పరెడ్డి, ఆసోది వెంకన్న రెడ్డి, మం చాల సుబ్రహ్మణ్యం రెడ్డి, మంచాల సాంబి రెడ్డి, ఆసోది వీరారెడ్డి, ఆవుల సుబ్బయ్య, పిట్టు రామ కృష్ణా రెడ్డి, ఆసోది శ్రీనివాసరెడ్డి, దుండి వెంకటేశ్వర్లు రెడ్డి, ఆసోది కనక రెడ్డి, కుంచాల పోలి రెడ్డి, కోకి శివారెడ్డి, మంచాల రవీంద్ర రెడ్డి, మరుప్రోలు శ్రీకాంత్ రెడ్డి, పెట్టు గణేష్ రెడ్డి, అక్కల కనకా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవం



కాకినాడ ప్రజాపాలన ప్రతినిధి. నేడు అఖిల భారత కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాకినాడ జిల్లా కళా వెంకటరావు భవన్ నందు జరుగుతున్న అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ మహాసభ కార్యక్రమంలో జరగబోయే కాంగ్రెస్ పార్టీ ర్యాలీ మరియు బహిరంగ సభలో ప్రత్తిపాడులో గల అంబేద్కర్ కళామందిర్ దగ్గర ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నుండి పీసీసీ సభ్యులు ధర్నాలకోట శ్రీను అధ్యక్షతన ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కిసాన్ సెల్ కోఆర్డినేటర్ ఉమ్మిడి వెంకటరావు సారధ్యంలో భారీ ర్యాలీ చేస్తూ కాకినాడ బయలుదేరారు. ఈ ర్యాలీలో కాకినాడ పార్లమెంట్ ఎస్సి సెల్ అధ్యక్షుడు మోయెటి సూర్యప్రకాశ్ రావు,కాకినాడ జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కొప్పన కోటేశ్వరావు, రాష్ట్ర ఎస్సి సెల్ మహిళా కోఆర్డినేటర్ తేజోమూర్తుల ఉషారాణి,జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ శేఖర్,ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు పోతాబత్తుల పెద్దబాబు మరియు తదితరులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొని కాకినాడ కళా వెంకటరావు భవనంకి వెళ్లారు.

## అంగన్వాడీల పట్ల నిర్లక్ష్యం తగదు: డాక్టర్ రాజలక్ష్మి



పాలకొల్లు, డిసెంబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి) : తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా పాలకొల్లు నియోజకవర్గం లోని యలమంచిలిలో అంగన్వాడీలు నిర్వహిస్తున్న ఆందోళనకు మద్దతుగా శుక్రవారం రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ గత 18 రోజులుగా తమ హక్కుల కోసం, డిమాండ్ల పరిష్కారం కోసం పోరాడుతున్న అంగన్వాడీలకు న్యాయం చేసే దిశగా వైసిపి ప్రభుత్వం ఆలోచన చేయక పోవడం దారుణమని విమర్శించారు. అంగన్వాడీల సమస్యలను పక్కనపెట్టి ఆడుదాం ఆంధ్రా అంటూ ప్రజలతో ఆడుకుంటున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి త్వరలోనే దీనికి తగిన మూల్యం చెల్లించక తప్పదని డాక్టర్ రాజ్యలక్ష్మి ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ నాయకులు స్వర్ణలత, మాధురి, విజయలక్ష్మి, పాలా నాగ లక్ష్మి, పెండ్యాల భవానీ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నూజివీడు అమెరికన్ ఆసుపత్రిలో విజయవంతంగా అరుదైన ఆపరేషన్లు



నూజివీడు, డిసెంబర్ 29, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు పట్టణంలోని గిఫర్డ్ మెమోరియల్ (అమెరికన్) ఆసుపత్రిలో అరుదైన ఆపరేషన్లను విజయవంతంగా నిర్వహించారు. మోకీలు, తుంటి, వెన్ను రీప్లేస్మెంట్ ఆపరేషన్లు ఛాలెంజ్ గా తీసుకొని విజయవంతంగా నిర్వహించడంతో పేదల మోముల్లో ఆనందం వెల్లి విరిసింది. ఈ సందర్భంగా ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్, చిల్డ్రన్ స్పెషలిస్ట్ డాక్టర్ ఎడ్విన్ రాజ్ గురువారం మాట్లాడుతూ నూజివీడుకు చెందిన సిహెచ్ జాన్, బి నాగరాజు లకు తుంటి రీప్లేస్మెంట్, పాక మార్గరేట్ రావు కు మోకీలు, గుడ్డేటి లక్ష్మికి వెన్నుపూస, డిస్క్ రీప్లేస్మెంట్ ఆపరేషన్లను విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు. గతంలోనూ 10 ఆపరేషన్లను అత్యాధునిక శాస్త్ర సాంకేతిక నైపుణ్యంతో విజయవంతంగా నిర్వహించామన్నారు. ప్రభుత్వం అందించిన ఆరోగ్యశ్రీ సౌకర్యం, ఆరోగ్యశ్రీ వర్తించని వారికి పేదలకు అందుబాటులో వైద్య సేవలను అందించినట్లు తెలిపారు. వైద్య సేవలు పొందిన పేషెంట్లను డిశ్చార్జ్ చేస్తున్నట్లు వివరించారు. ఎంతో ఆనందంగా పూర్తి ఆరోగ్యంతో ఇళ్లకు వెళుతున్నారని చెప్పారు. ఈ ఆపరేషన్లు నిర్వహించిన ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ శ్యామ్ జేమ్స్ డేనియల్, వైద్య బృందం అభినందనీయులని ప్రశంసించారు. అన్ని రకాల వైద్య సేవలకు నేడు విజయవాడ వంటి మహానగరాలకు వెళ్ళవలసిన అవసరం లేదని, అన్ని వైద్య సేవలు నూజివీడు పట్టణంలోని గిఫర్డ్ మెమోరియల్(అమెరికన్) ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని, పేదలకు అందుబాటులోనే వైద్య సేవలను అందిస్తున్నట్లుగా వివరించారు.

## వైసీపీ నుంచి జనసేన పార్టీలోకి చేరికలు



నరసాపురం, డిసెంబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి) : జనసేన పార్టీ సిద్ధాంతాలు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాల పట్ల, నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ నాయకత్వం పట్ల ఆకర్షితులైన నరసాపురం నియోజకవర్గం మల్లవరం లంక గ్రామానికి చెందిన బూసి సునీల్ కుమార్, గొట్టు ముక్కల భాస్కర్(సన్నీ), కొయ్యా రవి తదితరులు శుక్రవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యుడు, తెదేపా- జనసేన రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యుడు, నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ సమక్షంలో వైసీపీ నుంచి జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి బొమ్మిడి నాయకర్ జనసేన పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు జక్కం బాబ్జి, వాతాడి కనకరాజు, దేసినీడి గంగాధర్, కుసుమ విజయ్ కిరణ్, నల్లి రాజేష్ పలువురు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధిచెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ డిసెంబర్ 29 ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వం నుండి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జ గన్ మోహన్ రావు శుక్రవారం లబ్ధిదారులకు అంద జేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయ స్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి వైద్య రంగానికి అత్యంత ప్రాధా నమిస్తున్నారన్నారు. వైద్యం చేయించుకున్న వారితో పాటు, చేయించుకునే వారికి సైతం ముఖ్యమంత్రి స హాయం ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహకారం అంది స్తుందని తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి నిరుపేదలకు కార్పొరేట్ వై ద్యం అందించాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ పథకానికి పూర్వ వైభవం తీసుకొచ్చేలా ముఖ్యమం త్రి వైయస్ జగన్ కృషి చేశారని చెప్పారు. కరోనా కష్ట కాలంలో సైతం ప్రజా సంక్షేమ ధ్యేయంగా ముఖ్యమం త్రి వైయస్ జగన్ పాలన సాగించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆ ర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## వికసిత భారత సంకల్ప యాత్ర



వీరులపాడు డిసెంబర్ 29 ప్రజా పాలన ప్రతినిధి మం డల పరిధిలోని తాటి గుమ్మి నందలూరు తదితర గ్రా మాలలో వికసిత భారత సంకల్పయాత్ర స్థానిక బిజెపి నాయకులు నియోజకవర్గ ఇన్చార్జ్ తొర్లికొండ సీతా రామయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్ర మంలో భాగంగా ఆయన మాట్లాడుతూకేంద్ర ప్రభు త్వ పథకాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఈ సంకల్ప యాత్ర ద్వారా ఈ పథక వివరాలను మొ త్తం తెలుసుకోవాలని కోరారు ఆయుష్మాన్ భారత్ కార్డులు ఉచిత గ్యాస్ కలెక్షన్లు పంపిణీ చేశారుఅనం తరం క్యా లెండర్ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజలు బిజెపి నాయకులు సానుభూతి ప రులు తదితరులు పాల్గొన్నారు

## వైసిపి నేతల ఆరోపణలను తిప్పి కొట్టిన గాజింగం సత్తిబాబు..



గోకవరం ప్రజా పాలన డిసెంబర్ 29 : గోకవరం మండలంలో వైసీపీ నేతల మధ్య మాటల యుద్ధం రోజురోజుకీ పెరుగుతుంది. గోకవరం సొసైటీ అధ్యక్షులు గాజింగం సత్తిబాబు ఇటీవలే పత్రిక సమావేశం ఏర్పాటు చేసి వైసీపీ పార్టీలో గ్రూపు రాజకీయాలు ఎక్కువైపోయాయని ఆ గ్రూపు రాజకీయాలలో ఇమడలేక వైసిపి పార్టీకి, తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. దీనిపై కొంతమంది వైసీపీ నాయకులు నేను పార్టీని వీడటాన్ని జీర్ణించుకోలేక నాపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని సత్తిబాబు అన్నారు. పేదలకు ఇళ్ల స్థలాల విషయంలో నేను అడ్డుపడుతున్నానని వారు చెప్పడం హాస్యాస్పదమన్నారు. స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు నన్ను పిలిపించి పేద ప్రజలకు ఇచ్చేందుకు అన్ని సౌకర్యాలు గల మంచి విలువైన భూమిని చూడమని నాపై బాధ్యత పెట్టడంతో కృష్ణుని పాలెం హైవేను ఆనుకుని ఉన్న భూములను చూపించడం జరిగిందని, అంతేతప్ప అందులో నా స్వార్థం కానీ, ఎమ్మెల్యే స్వార్థం గాని లేదన్నారు. పేద ప్రజలకు నివాసయోగ్యమైన స్థలాలు అందించాలనే సదుద్దేశంతోనే కృష్ణుని పాలెం గ్రామంలో స్థలాలను పరిశీలించడం జరిగిందని ఆయన అన్నారు. మీరు పరిశీలించిన స్థలాల సమీపంలో కోళ్ల ఫారాలు ఉండటంతో అక్కడ ప్రజలకు నివాసయోగ్యమైన స్థలాలు కావని అధికారులు తేల్చి చెప్పడం జరిగిందని ఆయన అన్నారు. నేను ఎంపిక చేసిన స్థలంలో నేను ఇల్లు నిర్మించుకుని అక్కడే నివసిస్తానని, మీరు చూపించిన స్థలాలలో మీరు గృహం నిర్మించుకొని ఆ కోళ్ల ఫారాల నడుమ మీరు నివసించగలరా అంటూ సత్తిబాబు సవాల్ విసిరారు.. నాకు స్థానిక నేతల తీరు నచ్చక పార్టీ మారుతుంటే ప్రశ్నిస్తున్న వారు గోకవరంలో జరుగుతున్న భూ కబ్జాలపై ఇన్నాళ్లు ఎందుకు ప్రశ్నించలేదని ఆయన అన్నారు. అధిష్టానం ఏ నిర్ణయం తీసుకోక ముందే పార్టీలో కొంతమంది నాయకులు కార్యకర్తలను అయోమయంలోకి నెట్టారని, ఇప్పటిదాకా వైసిపి అధిష్టానం ఎమ్మెల్యే టికెట్ ఎవరికీ కేటాయించలేదనే వాస్తవాన్ని వారు గమనించాలన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికలలో నేను తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పటికీ, వైసీపీ విజయం అనంతరం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు నన్ను వైసిపి పార్టీలోకి ఆహ్వానించడంతో నేను వైసీపీలోకి వచ్చానే తప్ప నా అంతట నేను పార్టీలోకి రాలేదని ఆయన తేల్చి చెప్పారు. వైసిపి నాయకులు ఎటువంటి ఆధారాలు లేకుండా నాపై ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోనని ఈ సందర్భంగా వైసీపీ నేతలను గాజింగం సత్తిబాబు హెచ్చరించారు..

## ఆడుదాం ఆంధ్రా ఖోఖో పోటీలను ప్రారంభించిన జడ్పిటిసి అమర్లపూడి కీర్తి సౌజన్య

కంచికచర్ల డిసెంబర్ 29 ప్రజాపాలన ప్రతినిధి ము ఖ్యమంత్రి వైఎస్



జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆడు దాం ఆంధ్ర క్రీడ పోటీలు దేశ చరిత్రలోనే మైలురాయి గా మిగులుతాయని జడ్పిటిసి శ్రీమతి అమర్లపూడి కీర్తి సౌజన్య పేర్కొన్నారు. వీరులపాడు మండలం జ మ్మవరం గ్రామంలో ఆడదాం ఆంధ్ర క్రీడ పోటీలను స్థా నిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూవిద్యార్థులు క్రీడలు ఆడటం వ లన శరీర దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసం క లుగుతుందన్నారు. దేశ సమగ్రతకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని,గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నైపు ణ్యం కలిగిన క్రీడాకారులకు ఈ పోటీలు ఎంతగానో ఉ పయోగపడతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో కెనడి జమ్మవరం ఎంపీటీసీ. యాదాల సుజా త , పేరెంట్స్ కమిటీ చైర్మన్ మంగళపూడి శ్రీను, సచి వాలయం సెక్రటరీ వెంకట రెడ్డి, మరియు స్కూల్ ప్ర ధాన ఉపాధ్యాయురాలు ఉమా భారతీ, వారి సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ డివిజన్ మీదుగా మాల్దా టౌన్ - బెంగళూరు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌ని జెండా ఊపి ప్రారంభం చేయనున్న ప్రధాని

### నూతన అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌కు దక్షిణ మధ్య రైల్వేలోని పదకొండు స్టేషన్లలో స్టాపే అందించబడింది





హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి : భారత ప్రధాని నరేంద్ర మోదీ డిసెంబర్ 30 , 2023న అయోధ్య నుండి రిమోట్ వీడియో లింక్ ద్వారా దక్షిణ మధ్య రైల్వేలోని విజయవాడ డివిజన్ మీదుగా మాల్దా టౌన్ – ఎం. విశ్వేశ్వరయ్య టెర్మినస్ ( బెంగళూరు) అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్ ప్రారంభోత్సవ రైలును జెండా ఊపి ప్రారంభం చేయనున్నారు. అయోధ్యలో జరిగే కార్యక్రమంలో ప్రధాని దేశంలోని సూపర్‌ఫాస్ట్ ప్యాసింజర్ రైళ్లలో కొత్త కేటగిరీ–అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్–ని జెండా ఊపి ప్రారంభం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మరియు రైల్వే అధికారులు కూడా పాల్గొంటారు. అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్ ప్రవేశం దేశంలో రైలు ప్రయాణాన్ని ఆధునీకరించడంలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. వినూత్న మైన పుష్–పుల్ విధానం ప్రయాణీకులకు వేగం, సామర్థ్యం, సౌకర్యం మరియు స్థోమత యొక్క ప్రత్యేక సమ్మేళనాన్ని అందిస్తుంది. మొదటి ప్రయత్నంలో రెండు కొత్త రైళ్లు ప్రవేశపెట్టబడుతున్నాయిబీ అయోధ్య ధామ్ జం. – దర్భంగా మాల్దా టౌన్–బెంగళూరు. ఇవి రద్దీగా ఉండే మార్గాల్లో ప్రయాణించే ప్రయాణికులకు నిరంతరాయ మరియు ఆనందించే ప్రయాణాన్ని అందిస్తాయి. నూతన అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుండా వెళుతుంది మరియు దక్షిణ మధ్య రైల్వేలోని విజయవాడ డివిజన్ మీదుగా పదకొండు స్టేషన్లలో స్టాప్ అందించబడింది. ఇందులో తుని , సామర్లకోట , రాజమండ్రి, ఏలూరు , విజయవాడ, తెనాలి , చీరాల , ఒంగోలు , నెల్లూరు, గూడూరు మరియు రేణిగుంట మొదలైన రైల్వే స్టేషన్లు ఉన్నాయి. ఈ రైలు విభాగంలోని ప్రయాణీకులకు వేగవంతమైన, అనుకూలమైన, సురక్షితమైన మరియు అత్యంత సౌకర్యవంతమైన ప్రయాణ ఎంపికను అందిస్తుంది. రైలు ప్రయాణికులకు అందమైన మరియు ఆకర్షణీయమైన డిజైన్ సీట్లు, మెరుగైన లగేజీ ర్యాక్, తగిన మొబైల్ హోల్డర్‌తో మొబైల్ ఛార్జింగ్ పాయింట్, ఎల్.ఇ.డి లైట్లు, సీ.సీ.టి.వీ, పబ్లిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ వంటి మెరుగైన సౌకర్యాలను ఈ రైలు అందిస్తుంది. అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్ అనేది నాన్–ఎసి స్లీపర్ కమ్ అన్‌రిజర్వ్డ్ క్లాస్ సర్వీస్. ఇది తక్కువ ఖర్చుతో మరియు ఎక్కువ దూరాలకు సేవలందించేలా రూపొందించ బడింది. మాల్దా టౌన్ – బెంగళూరు ఎక్స్ ప్రెస్ సరసమైన ఖర్చుతో మెరుగైన మరియు సౌకర్యవంతమైన ప్రయాణ ఎంపికలను అందించడం ద్వారా పర్యాటకాన్ని పెంచుతుంది.

## కొనసాగుతున్న అంగన్వాడీల నిరసనలు



నరసాపురం, డిసెంబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి) : తమ డిమాండ్ల పరిష్కారం కొరకు సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు చేపట్టిన సమ్మె శుక్రవారం 19వ రోజుకు చేరుకుంది. దీనిలో భాగంగా నరసాపురం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో నిర్వహిస్తున్న నిరసన శిబిరంలో అంగన్వాడీల రిలే నిరాహార దీక్షలు కొన సాగుతున్నాయి. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భీమవరం పర్యటనలో భాగంగా శాంతియుతంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలను, సిఐటియ నాయకులను అరెస్టు చేయడం అక్రమమని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నియంతృత్వం నశించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ అంగన్వాడీల సమ్మె బాట పట్టి రోడ్ల పైకి వచ్చి గత18 రోజులుగా సమ్మె చేస్తున్నా ముఖ్యమంత్రికి చీమకుట్టినట్టు కూడా లేదని విమర్శించారు. అంగన్వాడి మహిళల పట్ల వివక్షత, చిన్న చూపు, నిర్లక్ష్య ధోరణి ముఖ్యమంత్రి స్థాయికి తగదన్నారు. లక్షలాదిమంది చిన్నారులకు, బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు విపత్కర పరిస్థితిలో ప్రజలకు సేవలు అందిస్తున్న అంగన్వాడీల న్యాయమైన కోరికలను పరిష్కరించడం తప్ప తప్ప మరొక మార్గం లేదని ప్రభుత్వానికి హితవు పలికారు. తక్షణం అంగన్వాడీల డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించి సమ్మె విరమింప చేయాలని లేనిపక్షంలో ఎన్ని రోజులైనా సమ్మె ముందుకు సాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి నాయకులు జి శ్రీలక్ష్మి, ఏ నీలిమ, జి రాజేశ్వరి, జి విజయలక్ష్మి, జి వెంకట లక్ష్మి, పెద్ద సంఖ్యలో అంగన్వాడి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.






## రిటైర్డ్ ఆర్మీ జనరల్ అనిల్ పూరి దంపతుల సైకిల్ యాత్ర

### స్వాగతించిన మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు రెడ్డి వర ప్రసాద్



బాపట్ల జిల్లా ప్రజపాలన డిసెంబర్ 29: బాపట్ల జిల్లా బాపట్ల అర్బన్ (త్రివిధ దళాల మాజీసైనికుల సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా). సైకిల్ యాత్ర చేయుచున్న రిటైర్డ్ ఆర్మీ జనరల్ అనిల్ పూరి దంపతులను మాజీసైనికులు రెడ్డి వర ప్రసాద్, సభ్యులు మరియు ఎమ్ఈజి మాజీసైనికులు ఘనంగా స్వాగతించారు. 23 డిసెంబర్ నుండి 03 జనవరి తేదీలలో భువనేశ్వర్ నుండి పాండిచ్చేరి వరకు సుమారుగా 1500 కిలోమీటర్ల సుదీర్ఘ సైకిల్ యాత్ర చేయుచూ మాజీసైనికుల సమస్యలను తెలుసుకుంటూ 29 వ తేదీన ఉ 10 గం లకు బాపట్ల చేరుకున్న రిటైర్డ్ ఆర్మీ జనరల్ అనిల్ పూరి, (పివిఎస్ఎమ్, ఎవిఎస్ఎమ్, విఎస్ఎమ్, ఎస్ఎమ్), మరియు అయన సతీమణి రిటైర్డ్ డాక్టర్ శ్రీమతి సోన్యా పూరి (విఎస్ఎమ్) నేత్ర సర్జరీ నిపుణులు ఇరివురును మరియు వారితో శ్రీకాకుళం నుండి చెన్నై వరకు సైకిల్ యాత్రలో పాల్గొంటున్న గుంటూరు జిల్లా ఈసిహెచ్ఎస్ పోలీక్లినిక్ అధికారి కల్నల్ సుధాకర్ (రిటైర్డ్) మరియు అయన సతీమణి శ్రీమతి భార్గవిలను అందరిని రేపల్లె టూ ఒంగోలు బైపాస్ రహదారి లో గల పాండురంగాపురం క్రాస్ రోడ్ జంక్షన్ వద్ద రాష్ట్ర త్రివిధ దళాల మాజీసైనికుల కమిటీ చైర్మన్ మరియు జిల్లా మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస వర ప్రసాద్, ముఖ్య కార్యదర్శి షేక్ కాలేషా, స్త్రీల సంక్షేమ అధ్యక్షురాలు శ్రీమతి మహాలక్ష్మి, సభ్యులు మరియు 201 ఇంజనీర్ రెజిమెంట్ మాజీసైనికులు ఘనంగా స్వాగతించారు. వారిని వర ప్రసాద్ మరియు మాజీసైనికులు శాలువాలతో మరియు పుష్ప గుచ్ఛములతో ఘనం గా సన్మానించారు. ఉద్యోగ సమయం లో బాంబు బ్లాస్ట్ కారణంగా చేతివ్రేళ్ళను కోల్పోయిన సాధిక్ ను పరామర్శించారు. మాజీసైనికుల సమస్యలను తెలుసుకున్నారు. రెడ్డి మహాలక్ష్మి సోన్యా పూరి మరియు భార్గవిలను సన్మానించి స్త్రీల సంబంధిత సమస్యలు మరియు సంక్షేమ సంబంధిత విషయాలు పంచుకున్నారు. కేంద్ర మరియు రాష్ట్ర స్థాయిలో సేవలందిస్తున్న వర ప్రసాద్ ను అభినందిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించానని స్వాగతాన్ని పలికినందుకు ప్రతీఒక్కరికి ధన్యవాదములు తెలియచేశారు. వారు సంకల్పించిన యాత్ర వివరాలు తెలియచేస్తూ యాత్ర సఫలం కావాలని మంచి ఆరోగ్యం వారికి భగవంతుండు అందించాలని క్షేమంగా గృహానికి చేరుకోవాలని వరప్రసాద్ కోరారు. స్వల్ప విరామం అనంతరం మాజీసైనికులు వీడ్కోలు పలకగా సంతోషం తో యాత్ర కొనసాగించారు. ఈ కార్యక్రమంలో మాజీసైనికులు లక్ష్మి నారాయణ, వెంకటేశ్వర్లు, థామస్, డేవిడ్, షేక్ సుభాని, ప్రశాంత్, సాపేర్స్ కోటేశ్వర రావు బృందం తదితరులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
శనివారం 30, డిసెంబరు 2023

# అటు పొగలు.. ఇటు సెగలు

దేశ ప్రజలు నూతన సంవత్సరంలోకి ఒకరకమైన నిర్వేదం, నిరుత్సాహంతో అడుగుపెడుతున్నారని అనిపిస్తున్నది. అందుకు కారణం ఏమంటే.. ఇటీవల పార్లమెంట్ సమావేశాల్లో జరిగిన సంఘటనలు. అదొక్కటే కారణం కాదనుకోండి. కానీ అదొక బలమైన కారణం అనటంలో సందేహం లేదు. తాజాగా ముగిసిన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు మన దేశ ప్రజాస్వామ్య చరిత్రలో చేదు అనుభవాలు మిగిల్చేవిగా ఉండిపోతాయి. ఎందుకంటే పార్లమెంట్‌పై ఒకే సమావేశంలో రెండు దాడులు జరిగాయి. మొదటిది ఆగంతకులు చేసిన దాడి కాగా, రెండోది ప్రతిపక్షాలపై పాలకపక్షం చేసిన దాడి. రెండు దాడులూ హేయమైనవే. పార్లమెంట్‌పై ఆగంతకుల దాడి చాలా గర్హమైనది. దాడి చేసిన వ్యక్తులు ఆకతాయిలనే ప్రస్తుతానికి మనకున్న సమాచారం. అంటే వాళ్లు ఉగ్రవాద సంస్థలకు చెందినవారని దర్యాప్తు సంస్థలు ఇప్పటివరకు నిర్ధారించలేదు. కానీ వాళ్ల దుస్సాహసాన్ని ఖండించాలి. చట్ట ప్రకారం కఠిన శిక్ష విధించాలి. దాడికి పాల్పడినవారు నిరుద్యోగులు, నిస్పృహకు లోనైనవారు అనే సాకుతో వాళ్లు చేసిన పనిని తేలికగా చూడకూడదు. వాళ్ల ఆకతాయి చేష్టలకు ఏకంగా పార్లమెంటును వేదికగా చేసుకోవటం చూసి సామాన్యులు విస్తుపోయారు. పార్లమెంట్‌పై దాడికి తెగించిన ఆ దుండగులు శిక్షార్హులు అనటంలో ఎటువంటి సందేహం లేదు. పార్లమెంట్ రక్షణ వ్యవస్థ కన్నుగప్పి రంగు పొగల గొట్టాలను లోపలికి తీసుకెళ్లడం చిన్న విషయం కాదు. ఆ పొగే కనుక విషపూరితమైనదైతే దాని పరిణామాలు ఊహించటానికే భయంకరంగా ఉండేవి. ప్రాణ నష్టం ఏమీ జరగలేదు కదా అని ఉపేక్షించాల్సిన అవసరం లేదు. పార్లమెంటుపై దాడి చేయాలనే ఆలోచనే దుర్మార్గమైనది. పార్లమెంట్‌లోకి ప్రవేశించే సందర్శకులకు నఖశిఖ పర్యంతం తనిఖీలుంటాయి. భద్రతా సిబ్బంది సందర్శకుల బూట్లలో ఉన్న వస్తువులను పసిగట్టలేకపోవటం ఆశ్చర్యం కలిగిస్తున్నది. సరే అది మానవ తప్పిదమో? లేదా సాంకేతికపరమైన లోపమో? దర్యాప్తులోనే తేలాలి. పరిశీలకులు, పండితులు, పామరులకు కూడా విస్మయం కలిగించే విషయం ఏమంటే.. అసలు సందర్శకుల పాస్ కోసం సిఫారసు చేసిన ఎంపీపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం. తన ద్వారా వచ్చిన సందర్శకుల ప్రవర్తనకు సంబంధించి సిఫారసు చేసిన ఎంపీకి బాధ్యత ఉండదా? కానీ, సదరు ఎంపీపై ఎలాంటి చర్యలూ లేవు. అదే సదరు సభ్యుడు ఏ విపక్ష పార్టీకో చెందినవాడైతేనో లేక మైనారిటీ సభ్యుడైతేనో పరిణామాలు తీవ్రంగా ఉండేవి. దేశభక్తికి సంబంధించిన ఆరోపణలు, ప్రత్యారోపణలతో పార్లమెంట్ ప్రాంగణంతో పాటు కాషాయ మీడియాలో హోరెత్తిపోయేది. సదరు ఎంపీ అధికార పక్షానికి చెందినందున కాషాయ బ్రిగేడ్ నోరెత్తడం లేదు. ఇటీవల దేశం తెలుసుకున్న నగ్నసత్యం ఏమంటే దేశభక్తి అనేది బీజేపీ సొత్తు అని! పాస్ కోసం నిర్దేశించిన దరఖాస్తులో సందర్శకుడి నడవడికకు పూర్తి బాధ్యత తనదేనని సిఫారసు చేసేవారు చెప్పాల్సి ఉంటుంది. పార్లమెంట్ సమావేశాలు చూడటానికి సందర్శకులకు పాసులు ఎంపీల ద్వారానే కాదు, పార్లమెంట్‌లో పనిచేసే ఉన్నత స్థాయి అధికారుల ద్వారా కూడా పొందవచ్చు. అధికారులు కూడా తాము సిఫారసు చేసే సందర్శకుల నడవడికకు పూర్తి బాధ్యత వహిస్తామని చెప్పాలి. సందర్శకుడు నిబంధనలకు భిన్నంగా ప్రవర్తిస్తే సిఫారసు చేసిన అధికారి చిక్కుల్లో పడతారు. అదే జరిగితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. మరి ఎంపీలకెందుకు ఈ మినహాయింపు? దుండగులకు పాస్ కోసం సిఫార్సు చేసిన ఎంపీని కనీసం సమావేశాల నుంచి సస్పెండ్ చేయాల్సింది. అలా కాకుండా, ఈ సంఘటనపై హోం మంత్రి ప్రకటన చేయాలని డిమాండ్ చేసినందుకు ఉభయ సభల నుంచి ఏకంగా 146 మంది సభ్యులను సస్పెండ్ చేయడం దిగ్భ్రాంతి కలిగించే విషయం. దీన్నే పార్లమెంట్‌పై రెండో దాడిగా పరిగణించాలి. ఇది పార్లమెంట్‌పై ఆగంతకులు చేసిన దాడికన్నా తక్కువేమీ కాదు. ప్రశ్నించడం అనేది ప్రజాప్రతినిధులకు రాజ్యాంగం ఇచ్చిన ఆయుధం. ఈ ఆయుధంతోనే ప్రభుత్వాన్ని సభ్యులు నిలదీస్తారు. అందుకే ప్రశ్నకాలం అనేది చాలా ప్రతిష్టతో కూడుకున్న పార్లమెంటరీ ప్రక్రియ. మెజారిటీని అడ్డం పెట్టుకుని ప్రశ్నించేవారిని సస్పెండ్ చేయడం పార్లమెంట్ గొంతు నొక్కటమే అవుతుంది! తీవ్రమైన సంఘటన జరిగినప్పుడు ప్రభుత్వం బాధ్యత వహించి ప్రకటన చేయాలని అడగటం సభ్యుల హక్కు. అది వారి బాధ్యత కూడా. ప్రకటన చేయాలని అడిగినందుకు 146 మంది ఎంపీలను సస్పెండ్ చేయటం ఇదే తొలిసారి. ఇదొక దురదృష్టకర స్పందన. పార్లమెంట్‌లో ప్రకటన చేసేటంతటి సమాచారం ప్రభుత్వం వద్ద లేకపోవచ్చు. ఎందుకంటే దర్యాప్తు ఇంకా ఓ కొలిక్కి రాలేదు గనుక. ప్రభుత్వం వద్ద ఉన్న ప్రాథమిక సమాచారంతోనే సభలో ప్రభుత్వం స్పందన తెలియజేయాలి కదా! ఇదేమైనా సాధారణ విషయమా? ప్రాణహాని జరగలేదు నిజమే. అందుకని ఈ దాడి తీవ్రతను తక్కువ చేసి చూడకూడదు కదా! ఇటువంటి సందర్భాల్లో ప్రభుత్వం గానీ, విపక్షాలు గానీ రాజకీయం చేయటం తగదు. ఇరుపక్షాల మధ్య మాట్లాడుకునే వాతావరణం ఉండాలి. పాలక పక్షం, ప్రతిపక్షం రాజకీయ ప్రత్యర్థులే గానీ, విరోధులు కాదు. మరి ఎందుకు ఈ పంతం, పట్టుదల? ఎవరికి ఉపయోగపడుతుంది.. ఇటువంటి మొండి వైఖరి? ప్రజా ప్రతినిధులకు సభలో ఉండే బాధ్యతలకు నాలుగు కోణాలుంటాయని గతంలో చర్చించుకున్నాం. మొదటగా సభ్యులు మనస్సాక్షి ప్రకారం నడుచుకోవాలి. నేతలకు మంచీచెడు అనే విచక్షణ బాగా ప్రస్ఫుటంగా ఉండాలి. దాని ప్రకారం నడుచుకోవాలి. రెండోది వారిని ఎన్నుకున్న ప్రజల అభిప్రాయం ప్రతిబింబించేలా నడుచుకోవాలి. సభలో గందరగోళం సృష్టించాలని ప్రజలు ఎప్పుడూ చెప్పరు. మూడోది పార్టీ కోణం. ఇదే అన్నిటికన్నా పదునైన, ప్రమాదకరమైన కోణం. నాలుగోది రాజ్యాంగం. సభలో సభ్యులుగా రాజ్యాంగంపైనే ప్రమాణం చేస్తారు. రాజ్యాంగాన్ని కాపాడతామని, రాజ్యాంగబద్ధంగా విధులు నిర్వహిస్తామని, శాసనాన్ని గౌరవిస్తామని. మన రాజ్యాంగం దేశం నలుమూలలను కలిపి, ప్రజల మధ్య భూ సమగ్రతను, ఐకమత్యాన్ని, జాతీయతా భావాన్ని పెంపొందించే ఒక ఆదర్శవంతమైన దిక్సూచి. దాన్నిగౌరవించాలి. స్వాతంత్ర్య సమరయోధులు, జాతి నిర్మాణ ప్రదాతలు ఎంతో లోతైన ఆలోచనతో రూపకల్పన చేసిన ఒక పవిత్ర ఒడంబడిక మన రాజ్యాంగం. ప్రజలు అభివృద్ధి పథంలో పయనించటానికి తగిన దిశానిర్దేశం చేసే గ్రంథం మన రాజ్యాంగం. ప్రజలందరూ ఒకటేనని చాటిచెప్పిన ధర్మబోధిని మన రాజ్యాంగం. రాజ్యాంగ ధర్మాన్ని గాలికొదిలేసి, ప్రజల ఆకాంక్షలను పెడచెవిన పెట్టి, మనస్సాక్షిని ఇంట్లో విడిచిపెట్టి, కేవలం పార్టీ ఆడమన్నట్టు ఆడటం మన నేతలకు పరిపాటిగా మారింది.

సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు
editor. prajapalana@gmail.com
మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన
దినపత్రికలో ప్రచురించబడును

# ఇన్నేళ్ళ నిర్బంధం ఇక తొలుగుతుందా?



కొన్నిసార్లు మనం కోల్పోయిందేమిటో మనకు తెలియదు. ఎందుకు కోల్పోయామో తెలియదు. అలాంటప్పుడు ఏం సాధించాలో తేల్చుకోవడం కష్టం. పదేళ్ల కేసీఆర్ పాలన తర్వాత తెలంగాణ ఈ విషయాల్లో లోతైన ఆత్మావలోకనం చేసుకోక తప్పదు. ఆంధ్రా వలస పాలనలో తెలంగాణ ఆత్మగౌరవంతో సహా ఒక ప్రాంతంగా సమాన అవకాశాలన్నిటినీ కోల్పోయింది. అయినా సామాజిక, రాజకీయ చైతన్యాన్ని, ప్రతిఘటనా స్ఫూర్తిని పదిలంగా కాపాడుకుంది. కానీ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక సాధించుకున్న వాటికంటే కోల్పోయినవే ఎక్కువ. తెలంగాణకు చాలా సహజమైన ప్రజాస్వామిక భావజాల సంఘర్షణ ఈ పదేళ్లలో ఎట్లా దెబ్బతినిపోయిందో ఈ ప్రాంతం పరిశీలించుకోవలసి ఉన్నది. తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి తానే నాయకత్వం వహించానని బీఆర్ఎస్ చెప్పుకొనేది. అలాంటి పార్టీ పాలనలో ప్రజాస్వామ్యం అడుగంటిపోయింది. ఇది పెద్ద విషాదం! ఈ స్థితిలో కూడా తెలంగాణ ప్రజలు ఎంతో కొంత నిరసనను వ్యక్తం చేస్తూనే వచ్చారు. అయితే అందులో మునుపటి ఉత్తేజం లేదు, ధిక్కారం లేదు. కేసీఆర్ ఆర్థిక విధానాలతో సహా నిర్బంధం కూడా గతంలాగే వెంటాడింది. వీటిని వేరు చేసి ప్రజాస్వామ్యాన్ని చూడలేం. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ కాలంలో మారు మూల పల్లె దాకా తెలంగాణ ఎంత ఉద్రిక్తంగా ఊగిపోయింది? రాష్ట్రం ఎందుకు అవసరమో ఎన్ని రకాల కొత్త వాదనలు కింది నుంచి పుట్టుకొచ్చాయి? ప్రజలు ఎంత సృజనాత్మకంగా వ్యక్తమయ్యారు? సమాజం సజీవంగా ఉందనడానికి ఇదంతా గుర్తు. అదే సమయంలో ఉద్యమంలోని ఆటుపోట్లను అర్థం చేసుకోలేకనే కావచ్చు యువత అత్మహత్యలకు పాల్పడింది. అర్ధాంతర మరణాలు, హత్యలు, ఆత్మహత్యలు లేని తెలంగాణ కోరుకున్న జనం దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఆ విషాద స్థితిలోనే రాష్ట్రం వచ్చింది. దీన్నుంచి బైటపడక ముందే 2015 ఏప్రిల్ 7న వరంగల్ జైలు నుంచి తీసికెళ్తూ ఐదుగురు ముస్లిం యువకులను పోలీసులు కాల్చేశారు. దీని మీద ఎంఐఎం కూడా ఏమీ మాట్లాడలేదు. ఆ తర్వాత 2015 జూన్ 15న వివేక్ అనే తెలంగాణ విద్యార్థిని పోలీసులు కాల్చి చంపారు. అదే ఏడాది సెప్టెంబర్‌లో వరంగల్ జిల్లా తాడ్వాయి అడవుల్లో విద్యాసాగర్, శృతి ఎన్‌కౌంటర్ జరిగింది. 2016 మార్చిలో చత్తీస్‌ఘడ్‌లోని బెట్టెంతోగు అనే ప్రాంతంలో ఆరుగురు పక్క రాష్ట్రం వాళ్లతోపాటు తెలంగాణకు చెందిన యూసుబ్‌బీ, సృజన, దలసరి సారక్క (తెలంగాణ ఆదివాసీ) అనే ముగ్గురు యువతుల హత్యలను మర్చిపోవడానికి లేదు. ఇక ఆ తర్వాత ఈ జాబితా చాలా పెరిగిపోయింది. వివేక్ హత్యకు తెలంగాణ ప్రభుత్వానికి సంబంధం లేదని అప్పట్లో పాలక ఆశ్రిత మేధావులు అన్నారు. కానీ అప్పటికే కేసీఆర్ ప్రభుత్వం విప్లవోద్యమం మీదికి పోలీసు బలగాలను మోహరించింది. చత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర సరిహద్దుల్లో, గోదావరి తీరమంతా పోలీసు క్యాంపులు పెట్టింది. వెంటాడి హత్యలు చేయడానికి పురికొల్పింది. పైన చెప్పిన ఘటనలే కాదు, 2016 జూన్‌లో ఆదిలాబాద్ జిల్లాలో ముగ్గురు ఆదివాసీ, దళిత యువకులు శోభన్ తదితరులను ఎన్‌కౌంటర్ పేర కాల్చేశారు. ఆ సమయంలో తెలంగాణ పోలీసు ఉన్నతాధికారి ఆ ప్రాంతంలోనే ఉన్నాడని పత్రికల్లో వార్తలు వచ్చాయి. ఈ అణచివేత మావోయిస్టుల దగ్గరే ఆగలేదు. 2019 జులై 19న సీపీఐ న్యూ డెమోక్రసీకి చెందిన లింగన్న అనే ఆదివాసీ నాయకుడ్ని కాల్చేశారు. జనశక్తి పార్టీకి చెందిన 9 మందిని టేకులగూడెం ప్రాంతంలో కాల్చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పోలీసులే ఈ ఘటనలకు పాల్పడ్డారు. పక్క రాష్ట్రంలో ఎన్‌కౌంటర్ జరిగిన సందర్భాల్లో అంత్యక్రియల్లో కుటుంబ సభ్యులను వేధించారు. సంస్మరణ సభలు కాదు కదా, పదో రోజు పది మంది కలిసి కన్నీరు కార్చకుండా అడ్డుకున్నారు. కరోనాతో అడవిలోనే చనిపోయిన మావోయిస్టు నాయకుడు హరిభూషణ్ కుటుంబ సభ్యులు ఆదివాసీ సంప్రదాయం ప్రకారం పదో రోజు జరుపుకోవాలని ఏర్పాటు చేసుకుంటే తెలంగాణ పోలీసులు దాన్ని జరగనివ్వలేదు. ఆ రోజు పోలీసులు ఎంత దుర్మార్గానికి పాల్పడిందీ ప్రస్తుత గిరిజన సంక్షేమ మంత్రి సీతక్కకు అందరికన్నా బాగా తెలుసు. కరోనా కాలంలో కూడా ఆరుగురు తెలంగాణ కార్యకర్తలను టీఆంఎస్ ప్రభుత్వం కాల్చేసింది. మావోయిస్టుల మీది నిర్బంధమే తెలంగాణలో ప్రజాస్వామ్య పతనానికి ఏకైక సూచిక కాకపోవచ్చు. ప్రజాస్వామ్యం అనే అత్యద్భుత భావనను గత పదేళ్లలో అనేక వైపుల నుంచి దెబ్బతీస్తూ వచ్చారు. రైతులకు సంకెళ్లు వేసి వేధించారు. ఆర్టీసీ కార్మికుల మీద ప్రభుత్వం ఒక యుద్ధమే చేసింది. లెక్కకు మిక్కిలి జరిగిన పౌర హక్కుల ఉల్లంఘనలకు గరిష్టంగా విప్లవ రాజకీయాలనే సాకు చేసుకున్నారు. మావోయిస్టు పార్టీ మీద నిషేధం ప్రజాస్వామ్య విధ్వంసానికి కేంద్రంగా పని చేసింది. అందువల్ల ప్రజలు తమకు ఇష్టమైన రాజకీయాలను ప్రకటించుకొనే వీలు లేకుండా చేశారు. ఇష్టమైన సంఘాల్లో, పార్టీల్లో ఉండటం నేరమని వెంటాడి హత్యలు చేశారు. అరెస్టులు చేసి జైళ్లలో తోశారు. మావోయిస్టు పార్టీ పదేళ్ల వార్షికోత్సవ సభను జరగనివ్వకుండా ముందు రోజే వందలాది మందిని అరెస్టు చేశారు. సాగర్, శృతి ఎన్‌కౌంటర్‌కు వ్యతిరేకంగా 200 సంస్థలతో తెలంగాణ డెమోక్రటిక్ ఫ్రంట్ ఆధ్వర్యంలో తలపెట్టిన నిరసన కార్యక్రమంపై ఉక్కుపాదం మోపారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కార్యాలయానికి పోలీసులు తాళం వేసుకొని వెళ్లిపోయారు. చివరికి కోదండరాం ఒక సభను తలపెడితే దాన్ని జరగనివ్వకుండా ఆయన ఇంటి మీద దాడి చేసి తలుపులు బద్దలు కొట్టారు, అరెస్టు చేశారు. గత ప్రభుత్వాలకంటే నాలుగు ఆకులు ఎక్కువ చట్ట వ్యతిరేకంగా ఈ పదేళ్ల పాలన సాగింది. ప్రజలకు రాజకీయ జీవితం లేకుండా చేయాలని అనుకోవడంలోనే ప్రజాస్వామ్య పతనం ఉంది. మావోయిస్టు రాజకీయాలకు అవకాశం లేకుండా చేయడంతో కేసీఆర్ ఈ పని మొదలుపెట్టాడు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సెక్యూరిటీ యాక్ట్ తెలంగాణ పబ్లిక్ సెక్యూరిటీ యాక్ట్‌గా మారిపోయింది. ఆ తర్వాత అదే చట్టం కింద పదహారు ప్రజాసంఘాలను టీఆర్ఎస్ ప్రభుత్వం నిషేధించింది. దానికి కూడా మావోయిస్టులతో సంబంధం అనే ఆరోపణ తప్ప ఆధారాలేవీ లేవు. అనేక రాజకీయ విశ్వాసాల, ఆచరణ రూపాల కూడలిగా వర్ధిల్లిన తెలంగాణను కేసీఆర్ ఏం చేశాడో, తెలంగాణ ఏం కోల్పోయిందో గుర్తిస్తే తప్ప ప్రజాస్వామ్య పునరుద్ధరణ సాధ్యం కాదు. కొత్త ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధర్నా చౌక్ గురించి మాట్లాడుతున్నారు. అక్కడ మావోయిస్టు రాజకీయ వ్యక్తీకరణకు చోటు ఉంటుందా? రాడికల్ విద్యార్థి సంఘం, సింగరేణి కార్మిక సమాఖ్య వంటి సంఘాలకు అవకాశం ఉంటుందా? ప్రతిపక్ష పార్టీ నుంచి ఇలాంటి సంస్థలన్నిటికీ చోటు ఉంటేనే కదా భావవ్యక్తీకరణ నిండైన అర్థాన్ని సంతరించుకొనేది. భావ ప్రకటన సాహిత్య కళా మేధో రంగాలకు సంబంధించిందే కాదు. మౌలికంగా అది రాజకీయ ఆచరణ. ఏ రాజకీయ ఆచరణకైనా చోటు ఉండాలి. మావోయిస్టుల దగ్గర తుపాకులు ఉన్నాయనే సాకుతో రేషన్ పద్ధతిలోకి ప్రజాస్వామ్యాన్ని కుదించడానికి లేదు. హింసను నిరోధించడానికి ప్రభుత్వాలు ఎన్నో చట్టాలు తయారు చేసుకున్నాయి. అయినా రాజకీయాల మీద, సంస్థల మీద నిషేధం పెట్టి పోలీసులు హింసకు పాల్పడటం ప్రజాస్వామ్యం అనిపించుకోదు. తన పాలనలో రాజకీయాల మీద నిషేధం ఉండటం ఏమిటని ముఖ్యమంత్రి రేవంతరెడ్డి ఆలోచించాలి. ఒక అక్రమ చట్టం ద్వారా నిషేధాన్ని కొనసాగిస్తూ ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తానని అనడం ఎంత అసంబద్ధమో ఆయన గ్రహించాలి. బీజేపీతో కేసీఆర్ సఖ్యంగా మసలుకోవడంతో పెరిగిపోతున్న మతతత్వ శక్తుల మధ్య కొద్ది మెజారిటీ మాత్రమే ఉన్న తన ప్రభుత్వం కొనసాగాలన్నా సమాజం రాజకీయ చైతన్యంతో సజీవంగా ఉండాలి. అనేక భావాల వ్యక్తీకరణకు చోటు ఉండాలి. కాబట్టి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మతతత్వ శక్తులను నిలువరించడానికి ఇప్పటి నుంచే జరగవలసిన ప్రజాస్వామిక ఆందోళనలో మావోయిస్టుపార్టీ మీద, దాని అనుబంధ సంఘాల మీద నిషేధం ఎత్తివేత ఒక ముఖ్యమైన అంశం కావాలి. మిగతా అన్ని రకాల ఆంక్షలు, నిర్బంధాలు, అప్రజాస్వామిక చట్టాలు తొలగిపోవాలని కోరుకోవాలి.

# పోలీస్, న్యాయ వ్యవస్థల్లో ఏళ్ళనాటి అపసవ్యతలు!

స్థలం విషయమై వచ్చిన ఒక సమస్యలో నేను కోర్టులో వేయాల్సిన కేసు ఒక్కటే అయినా, ప్రభుత్వ అవినీతిని నిరూపిస్తూ అధిగమించాల్సిన సమస్యలు అనేకం ఎదురయ్యాయి. అందులో కొన్నింటిని ఇక్కడ ప్రస్తావిస్తాను. 1) ప్రజా ప్రయోజన భూప్రాంతాలలో పంచాయతీ సిబ్బంది అనధికార రియలెస్టేట్ వ్యాపారం. 2) ప్రభుత్వ ఉద్యోగుల ప్రజా ప్రతినిధుల దురాక్రమణలు. 3) ప్రజా ప్రయోజన భూ ప్రాంతాల ఆక్రమణదారుల నుంచి పంచాయతీల అనధికార పన్ను వసూళ్లు. 4) రెవెన్యూ శాఖ రికార్డులలో చేసిన ఉద్దేశ్యపూర్వక తప్పులు. 5) ప్రభుత్వ ఉద్యోగులు,అధికారులు దురాక్రమణదారులకు అందించిన నకిలీ పత్రాలు. 6) నకిలీ పన్ను రసీదులతో కోర్టులో దురాక్రమణదారులచే ప్రభుత్వానికి వ్యతిరేకంగా కేసులు. 7) ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు కోర్టులకు లిఖిత పూర్వకంగా అందించే అబద్ధపు సమాచారం... వీటన్నిటికీ ఇప్పుడు చేరిన మరొక సమస్య: 8) పోలీసులు నమోదు చేసే అబద్ధపు నేరాలు. భారత చట్ట వ్యవస్థకు ప్రధాన ప్రాథమిక సూత్రాలుగా సుప్రీంకోర్టు కూడా చెప్పినవి: 'నేరం ఋజువు కానంత వరకు అందరూ నిర్దోషులే', 'ఒక్క నిర్దోషికి కూడా శిక్ష పడకూడదు'. కానీ ఈ మూల సిద్ధాంతాలకు వ్యతిరేకమైన పద్ధతులు పోలీస్ వ్యవస్థలో నెలకొన్నాయి. పోలీసులు తమ 'విచక్షణాధికారం'తో ఫిర్యాదు నమోదు చేయాలా వద్దా? అని నిర్ణయిస్తున్నారు. ఫిర్యాదు స్థాయిలోనే తమ విధుల పరిధిని అతిక్రమించి 'విచక్షణాధికారం'తో చట్ట సెక్షన్లను ఎఫ్ఐఆర్‌లో నమోదు చేస్తూ, తద్వారా ఫిర్యాదు స్థాయిలోనే కేసుకు నేర దృక్కోణం ఆపాదిస్తున్నారు. చట్ట ప్రక్రియ జరగకుండానే ఫిర్యాదు స్థాయిలో తయారుచేసిన ఈ నేర దృక్కోణాలతో పౌరహక్కులకు భంగం కలిగించడానికే ఈ 'విచక్షణాధికారం'ని దుర్వినియోగం చేస్తున్నారు. ఋజువులు (సాక్ష్యం వేరు) లేకపోయినా 'విచక్షణాధికారం'తో 'నాన్ బెయిలబుల్' సెక్షన్లను ఎఫ్ఐఆర్‌లో




నమోదు చేస్తున్నారు. అలా నాన్ బెయిలబుల్ సెక్షన్లతో అనుమానితుడిని అరెస్ట్ చేయగల వెసులుబాటును కలిగించుకుంటున్నారు. ఇలా విచాక్షణాధికారాలతో చట్ట సెక్షన్లను ఎఫ్ఐఆర్‌లో నమోదు చేయడం పోలీస్ వ్యవస్థలలో ఆచరిస్తున్న అతిపెద్ద అపసవ్య పద్ధతి. ఇలాంటి అవకతవకలతో, నేడు పోలీసులు నేర నిరూపణకు ప్రయత్నించడంపోయి, ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తే తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పోలీస్, న్యాయ వ్యవస్థలలో జరగాల్సిన పద్ధతులను ఒక వరసలో అమరిస్తే 1) ఫిర్యాదు నమోదు పరిశోధన, 2) ప్రాథమిక దర్యాప్తు (ఎఫ్ఐఆర్), 3) నేర పరిశోధన, 4) కోర్టు ప్రొసీడింగ్స్, 5) నేర నిర్ధారణ, 6) నిజనిజాల నిర్ధారణ, 7) వాది ప్రతివాదుల సమక్షంలో 'ఏయే చట్ట సెక్షన్‌లు వీటికి అమలవుతాయి?' అన్నది కోర్టు నిర్వచించడం, 8) తీర్పునివ్వడం... ఈ వరస క్రమం తూచా తప్పక ఆచరిస్తే అవినీతికి ఆస్కారం తక్కువగా ఉంటుంది, పౌర హక్కులకు భంగం వాటిల్లదు. ఈ వరస క్రమాన్ని పరిశీలిస్తే ఇందులో పోలీసుల బాధ్యత 'నిజ నిర్ధారణ, నేర నిర్ధారణ, నేర నిరూపణ' వరకే పరిమితం. చట్ట సెక్షన్ల నిర్ధారణ కోర్టులో జరుగుతుంది. కానీ పోలీసులు ఈ వరస క్రమాన్ని తారుమారు చేసి, మొదటి లేదా రెండో దశలోనే 'బెయిలు/ నాన్ బెయిలు' అనే సెక్షన్ల నమోదు తో తమ అధికార జులుంకు వెసులుబాటు కల్పించుకుంటున్నారు. వ్యక్తి హక్కులను నిలబెట్టేందుకు విచక్షణాధికారాలకు తావులేకుండా, విధివిధానాల వరస క్రమ కూర్పును నిర్ధారించడం, 'ప్రశ్న సమాధానాల' పట్టికలను తయారు చేయటం, సమాధానాలకు విలువ ఇచ్చి దాన్ని బట్టి పోలీస్ చర్య ఏమిటి అన్నది నిర్ణయించడం వంటి శాస్త్రీయ విధానంతో వ్యవస్థ నడిచే ఏర్పాట్లు ఇంకా ఏర్పడకపోవటం ఐఏఎస్, ఐపీఎస్‌ల అసమర్థతనే సూచిస్తున్నది. కోర్టుల కంప్యూటరైజేషన్ వ్యవస్థలలో కూడా ప్రజల హక్కులను బలపరిచేందుకు అవసరమైన సాంకేతిక ఆటోమేషన్‌లో ఆవిష్కరణలు జరగలేదు. ప్రభుత్వంలో ప్రతి శాఖలోనూ కొత్తగా నిర్మిస్తున్న కంప్యూటర్ వ్యవస్థలలోనూ అవినీతికి అనుకూలమైన లోపాలను చొప్పిస్తున్నారు. స్వాతంత్ర్య పోరాట కాలంలో బారిస్టర్లుగా కేసుల మీద లక్షలు సంపాదించేవారని మనం చదువుకున్నాం. అంటే, బ్రిటిష్?వారు ఏర్పాటుచేసిన కార్యనిర్వాహక, పోలీస్, న్యాయ వ్యవస్థల అమలు మొదటి నుంచి ఈ రోజు వరకు కూడా అదే అధికార దుర్వినియోగానికి వెసులు బాటు కలిగిస్తూ, వివాదాలకు చోటు కల్పిస్తున్నవి. స్వాతంత్ర్యం తర్వాత కూడా అలాగే ఉండి నేటికీ చట్టం శిక్ష ముసుగు లో వాటిపైన అధికాదాయం కల్గించే ఆదాయ మార్గాలు నిర్మించబడ్డాయి. ఈ పరిస్థితి లేకుండా ప్రభుత్వం అతి సూక్ష్మస్థాయి వరకు పారదర్శకతతో ఇంజినీర్డ్ వ్యవస్థలు నిర్మించాలి. ప్రభుత్వంలోను, పోలీసు వ్యవస్థలోను, కోర్టు వ్యవస్థలోనూ విధాన ప్రక్రియలను ఎవరు ఏర్పాటు చేస్తున్నారు? అందులో ప్రజల పాత్ర ఎంత? తప్పులు ఎవరు సవరిస్తున్నారు? వాటి సహేతుకతను, ప్రజల మీద వాటి ప్రభావాన్ని ఎవరు అంచనావేస్తున్నారు? వాటి అమలును ఎవరు ఏ ప్రాతిపదిక మీద ఆమోదిస్తున్నారు?... ఈ విషయాలపై ఆడిట్ చేస్తూ ఎల్లప్పుడూ సరిగా నడిచేలా చూసే, ఈ అవినీతిని అడ్డుకునే వ్యవస్థ నేడు లేదు.

## పోరుమామిళ్లలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభించిన జనసేన సీనియర్ నాయకులు పి.వి.యస్ మూర్తి

**అవినీతి పాలన గద్దెదించేంతవరకు నిద్రపోయేది లేదు సుంకర శ్రీనివాస్ జనసేన జిల్లా కోఆర్డినేటర్**



పోరుమామిళ్ల ప్రజా పాలన ప్రతినిధి:కడప జిల్లా పోరుమామిళ్లలో శుక్రవారం హట్టాసంగా జనసేన పార్టీ కార్యాలయాన్ని జనసేన సీనియర్ నాయకులు పి.వి.యస్ మూర్తి, సుంకర శ్రీనివాస్ జిల్లా కోఆర్డినేటర్, సురేష్ బాబు రాష్ట్ర కార్యక్రమాల కార్యదర్శి, బసివి రమేష్ బద్వేల్ నియోజకవర్గం వర్గ కోఆర్డినేటర్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సుంకర శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ కార్యాలయాన్ని శీలంశెట్టి లక్ష్మయ్య, శ్రీమతి శీలంశెట్టి విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం రానున్న ఎన్నికలో జనసేన, తెలుగుదేశం పార్టీల బలోపేతానికి శుభసూచకమన్నారు. రాష్ట్రంలో అరాచకమైన అవినీతి పాలన నడుస్తుందని జగన్ రెడ్డిని గద్దెదించేందుకే జనసేన తెలుగుదేశం పార్టీ ఉమ్మడిగా పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. చేతగాని దద్దమ్మ పరిపాలన ఎటువంటి అనుభవం లేని నాయకుడు జగన్ రెడ్డిని ఇటువంటి నాయకుడు గద్దతింపకపోతే రాష్ట్ర ప్రజలు ఎంతో నష్టపోతారని పేర్కొన్నారు. ఆర్థిక ఉగ్రవాది సంక్షేమాల పేరుతో బటన్ నొక్కుతూ 12 లక్షల కోట్ల రూపాయలు అప్పు తీసుకొచ్చి రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టారన్నారు. జగన్ రెడ్డి అవినీతి పాలనను ఎండగట్టేందుకు గ్రామ గ్రామాన తిరిగి వారి మోసపూరిత ముసుగును తొలగించేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకొస్తామన్నారు. మాట తప్పను మడమ తిప్పమని చెప్పి ప్రజలను మోసగించారన్నారు. సమస్యల పోరాటానికి జనసేన, తెలుగుదేశం పార్టీలు రెండు సిద్ధంగా ఉన్నాయన్నారు. కడప జిల్లాలో రానున్న ఎన్నికలలో 8 సీట్లు జనసేన తెలుగుదేశం కైవసం చేసుకుంటున్నారు. కడప జిల్లా నడిబొడ్డున చాలెంజ్ చేసి చెబుతున్నాం రానున్న ఎన్నికలలో జగన్ రెడ్డిని పులివెందులతో సహా ఓడించి ఇంటికి పంపించేంతవరకు జనసేన, తెలుగుదేశం పార్టీలు నిద్రపోవున్నారు. రామనకాష్టమైన ఈ రాష్ట్ర భవిష్యత్తును కాపాడేందుకు జనసేన, తెలుగుదేశం పొత్తులు పెట్టుకున్నదన్నారు. ఈ పొత్తులను ప్రజలు ఆశీర్వదించి రానున్న ఎన్నికలలో కడప జిల్లాలో పెద్ద మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్, టిడిపి నాయకులు రామ సుబ్బారావు, ఇమామ్ హుస్సేన్, జనసేన నియోజవర్గ సమన్వయకర్తలు నందకిషోర్, మురళి, జిల్లా కార్యక్రమాల కార్యదర్శి ఖలీల్ భాషా, వెంకటేష్, మనోహర్, షేక్ ఇమ్రాన్, లకిడి, వంశీ తెలుగుదేశం నాయకులు జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరానికి నిర్వహించి పట్టణంలో ర్యాలీగా గాంధీ మహాత్మా విగ్రహం వద్ద నివాళు లర్పించారు.

## మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ కు నోటీసులు జారీ చేసిన హైకోర్టు



మచిలీపట్నం: డిసెంబర్ 29, ప్రజాపాలన :పట్టాభి స్మారక భవనం నిర్మాణం కోసం మచిలీపట్నం నగర కార్పొరేషన్ అనుమతులు ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ, ఏపీ హైకోర్టు నందు పట్టాభి స్మారక భవనం నిర్మాణం అనుమతుల కోసం దాఖలు చేసిన రిట్ పిటిషన్ కాపీలను కమిటీ సభ్యులు మీడియా కు చూపుతూ, మచిలీపట్నం నగర కార్పొరేషన్ ఎదురుగా గల యూనియన్ బ్యాంక్ ఆవరణలోని స్వర్గీయం భోగరాజు పట్టాభి సీతారామయ్య విగ్రహానికి కమిటీ సభ్యులు పూలమాలలు వేసి, మచిలీపట్నం నగర కార్పొరేషన్ వారుపట్టాభి స్మారక భవనం కోసం అనుమతులు వెంటనే ఇవ్వాలంటూ నినాదాలు చేసస్తూ శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి కమిటీ అధ్యక్షుడు, సోడిశెట్టి బాలాజీ రావు మీడియాతో మాట్లాడుతూ భోగరాజు పట్టాభి స్మారక భవనం నిర్మాణం కోసం మచిలీపట్నం నగరపాలక సంస్థ అనుమతులు పై డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య మెమోరియల్ బిల్డింగ్ సాధన కమిటీ కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్ హైకోర్టు నందు రిట్ పిటిషన్ నెంబరు 33303/2023 దాఖలు చేయగా హైకోర్టు వారు విచారించుటకు గాను ది స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రిప్రజెంటెడ్ బై ఇట్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారికి,ది చీఫ్ కమిషనర్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ వారికి, కృష్ణాజిల్లా కలెక్టర్ వారికి, మచిలీపట్నం ఎమ్మార్వో వారికి, మచిలీపట్నం నగర కార్పొరేషన్ కమిషనర్ వారికి, మచిలీపట్నం నగర కార్పొరేషన్ మేయర్ కు నోటీసులు ఏపీ హైకోర్టు జారీ చేయడం జరిగింది అన్నారు. ఆంధ్ర బ్యాంకు వ్యవస్థాపకులు జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణం అనుమతులు ఇవ్వటంలో కార్పొరేషన్ అధికారులు చేస్తున్న అలసత్వం పై భవన నిర్మాణ స్మారక కమిటీ తరపునరాష్ట్ర హైకోర్టులో రిట్ దాఖలు చేయగా రాష్ట్ర హైకోర్టు గురువారం కేసు విచారణ స్వీకరించి కలెక్టర్ కు కమిషనర్ కు, మేయర్ తో పాటుగా మరో ముగ్గురికినోటీసులు జారీ చేసి, నాలుగు వారాల సమయం హైకోర్టు ఇవ్వడం జరిగింది అన్నారు. స్మారక భవన నిర్మాణం కోసం అంచలంచలుగా చేసిన ప్రజాపోరాటం న్యాయపోరాటానికి వెళ్లిందని స్మారక కమిటీ అధ్యక్షులు సోడిశెట్టి బాలాజీ రావు అన్నారు. మచిలీపట్నంలో వారసత్వ రాజకీయాలు, కుటుంబ రాజకీయాలతో అభివృద్ధి కుంటుపడిపోయిందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరవాలని వెంటనే అనుమతి మంజూరు చేయాలని లేదంటే ప్రజా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సోడిశెట్టి బాలాజీ రావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య మెమోరియల్ బిల్డింగు సాధన కమిటీ కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్, కమిటీ సభ్యులు, పుప్పాల ప్రసాద్, పి ఎస్ ఎస్ ఆర్ శర్మ, మాదివాడ వెంకట నరసింహారావు, వింజమూరి శివరాం, మామిడి మురళీకృష్ణ, ఎండి ఇలియాస్ పాషా, పిప్పళ్ళ వెంకట కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శ్రీ రామ జన్మభూమి మందిర 25 వేల అక్షింతల ప్యాకెట్లు పంచుటకు సిద్ధం చేస్తున్న భక్తజనులు



కారంపూడి..డిసెంబర్29...ప్రజాపాలన... ప్రతినిధి... పట్టణం లోనీ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో అయోధ్య నుండి వచ్చిన కలశము లో అక్షంతలు కారంపూడి విశ్వహిందూ పరిషత్ వారికి అందజేయడం జరిగింది. ఈరోజు అయోధ్య నుండి వచ్చిన అక్షంతల కలశాన్ని దేవస్థాన ప్రధాన అర్చకులు కొమందూరు సత్యనారాయణ చారులు పూజ కార్యక్రమం నిర్వహించారు. మండలం మొత్తం కూడా అక్షంతలు పంచుటకు వాసవి మహిళా సంఘం మరియు విశ్వహిందూ పరిషత్ సభ్యులందరూ కలిసి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో 25వేల అక్షింతల ప్యాకెట్లు తయారు చేసి సిద్ధంగా ఉంచడం శ్రీరాముని భవ్య మందిరం ప్రతిష్ట గురించి తెలియజేయుటకు మంగళవారం ఉదయం 10 గంటలకు శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం నుండి మహిళా భక్తులచే దాండియా మరియు కోలాటములు మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా కారంపూడి గ్రామ పురవీధుల లో స్వామి వారి చిత్రపటాన్ని శోభాయాత్రగా నిర్వహించి శోభాయాత్ర కార్యక్రమం లో కారంపూడి మండలంలోని హిందూ బంధువులందరూ రామ భక్తులు భక్త మహాశయులు మహిళా భక్తులందరూ పాల్గొని శ్రీరాముని ఆశీస్సులు పొంది కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు చిట్టిప్రోలు నరసింహారావు సభ్యులు కజ%శీ%ఆంజనేయులు, భవిరిశెట్టి రామారావు, మద్దు హనుమంతరావు, శెట్టి హనుమంతరావు, కొత్త నరసింహారావు, వెచ్చ వాసు, గుండా సుబ్బారావు, గణితీ అమరయ్య, కొత్త బ్రహ్మేశ్వరావు, కటకం రంగయ్య ఆర్ఎస్ఎస్ నాయకులు అనంత నరసింహారావు, వాసవి మహిళా సంఘం సభ్యులు మహిళా భక్తులు భక్త మహాశయులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## ఎమ్మార్వో అధికార పార్టీ నేతలకు తొత్తుగా వ్యవహరిస్తున్నాడు: మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



వీరులపాడు డిసెంబర్ 29 ప్రజా పాలన ప్రతినిధి మండలపరిధిలో జుజ్జూరు గ్రామం నందు శుక్రవారం పెద్దా పురం గ్రామం నందు తెలుగుదేశం పార్టీకి చెందిన 53 ఓట్లు తొలగించడాన్ని నిరసిస్తూ వాటిని వెంటనే పు నఃపరిశీలన చేయాలని స్థానిక తెదేపా నేతలతో కలిసి ఎమ్మార్వో కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ కిమా జీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెద్దాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ ఓట్ల ను కారణము లేకుండా తొలగించారని ఆమె ఆరోపిం చారుమా రాకను తెలుసుకున్న తహశీల్దార్ శుక్రవా రం విధులకు హాజరు కాకుండా ఎందుకు విధులకు డుమ్మా కొట్టారన్నారుదీనిపై తక్షణవే అధికారులు స్పందించాలి లేనిపక్షంలో న్యాయపరమైన పోరాటం చేస్తాం ప్రతి ఒక్కరూ దీనికి బాధ్యులవుతారని హెచ్చ రించారు ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల ఖాతాలోకి విద్యా దీవెన



మచిలీపట్నం: డిసెంబర్ 29, ప్రజాపాలన ప్రతినిధి : పేద ప్రజల పిల్లలు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న విద్యా దీవెన పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ రాజబాబు అన్నారు. మచిలీపట్నం శుక్రవారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో జగనన్న విద్యా దీవెన నాలుగో విడత నిధులు మంజూరు కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జులై-సెప్టెంబర్ 2023 త్రైమాసికానికి 8,09,039 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరే విధంగా 584 కోట్ల రూపాయలను బటన్ నొక్కి తల్లులు విద్యార్థుల జాయింట్ ఖాతాల్లో జమ చేశారు. ఈ కార్యక్రమంలో వర్చువల్ గా నగరంలోని కలెక్టరేట్ వీసీ హాల్ నుండి జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఐటిఐ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, మెడికల్, వెటర్నరీ, బిఈడి, ఫార్మసీ, తదితర డిగ్రీ స్థాయి కోర్సులలో చదువుతున్న 27,606 మంది ఎస్సీ ఎస్టీ బీసీ కాపు ముస్లిం క్రిస్టియన్ మైనారిటీ విద్యార్థులకు 22.20 కోట్ల రూపాయలను పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ కింద ముఖ్యమంత్రి విడుదల చేశారన్నారు. తద్వారా 24,909 మంది తల్లులు లబ్ధి పొందారన్నారు. ఆ ప్రకారం జిల్లాలో 2019-20 సంవత్సరంలో 38,087 మంది విద్యార్థులకు రు.109.17 కోట్లు, 2020-21 సంవత్సరంలో 39,081 మందికి 82.95 కోట్ల రూపాయలు, 2021-22 లో 38,431 మందికి రు.93.7.2 కోట్లు, 2022-23 లో 34,756 మందికి 102.40 కోట్ల రూపాయలు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఖాతాల్లో జమైన సొమ్మును అనవసరంగా ఖర్చు చేయక వారం పది రోజుల్లో సంబంధిత కళాశాలకు చెల్లించాలన్నారు. లేనిపక్షంలో తదుపరి విడత నేరుగా కళాశాలలకే జమ చేయవలసి వస్తుందన్నారు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని జిల్లాకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుంచి నగర మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ, ముడా చైర్మన్ బుర్ర దుర్గాభవాని, డిప్యూటీ మేయర్ విజయలక్ష్మి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి షేక్ షాహిద్ బాబు, డి టి డబ్ల్యూ ధూర్జటి ఫణి , పర్యవేక్షకులు బాబురావు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.























**కావలెను**

స్నేహ గ్రూప్ విజయవాడ, గుంటూరు, వైజాగ్
హైదరాబాద్ నందు పనిచేయుటకు
మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని
ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315

## అంగన్వాడీలకు 18వ రోజు చేరిన నిరసన సమ్మె



గోకవరం ప్రజా పాలన డిసెంబర్ 29: మండల కేంద్రమైన గోకవరం తాసిల్దార్ కార్యాలయం సమీపంలో అంగన్వాడీల అపరిష్కృత సమస్యలపై నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారానికి 18వ రోజులకు చేరింది. ఈ సమ్మెలో సుమారు 200 మంది అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ నాయకులు మాట్లాడుతూ గత 18 రోజులుగా అంగనవాడి సమస్యలపై సమ్మె చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం తూతూ మంత్రంగా చర్చలు జరిపి, నిరంకుశ ధోరణిగా వ్యవహరిస్తుందని తెలిపారు. ఆర్థికపరమైన మా యొక్క జీతాలు పెంచకుండా ప్రభుత్వం వ్యవహరించడం దారుణం అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేసేటప్పుడు అంగన్వాడి అక్క చెల్లెమ్మలు గుర్తున్నారని, అధికారం వచ్చిన తర్వాత అక్క చెల్లెమ్మలు గుర్తుకు రావడం లేదని ఆరోపించారు. సీఎం జగన్ మాకు ఇస్తానన్న హామీలు ఇచ్చే వరకు ఈ సమ్మె ఆపేది లేదని తెలిపారు. ఈ సమ్మెను రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉద్రిక్తత చేస్తామన్నారు. ఒక్క వైసీపీ ప్రభుత్వం తప్ప అన్నిరాజకీయ పార్టీలు, అన్ని కార్మిక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు మాకు మద్దతుగా నిలిచాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అంగన్వాడీలు పాల్గొన్నారు.

# అన్నా రాంబాబు వెనుక వైవి..



ఒంగోలు, డిసెంబర్ 29, :ప్రకాశం జిల్లాలో వైసీపీ పరిస్థితి రోజురోజుకు దిగజారుతోంది. పార్టీలో అంతర్గత కలహాలు హై కమాండ్ కు నిద్ర లేకుండా చేస్తున్నాయి. ఇప్పటికే బాలినేని శ్రీనివాస్ రెడ్డి రూపంలో నిత్య అసంతృప్తి కనిపిస్తోంది. అటు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి సైతం కంఫర్ట్ గా కనిపించడం లేదు. ఆ ఇద్దరి నేతల వ్యవహార శైలితో హై కమాండ్ విసిగి వేసారి పోతోంది. బాలినేని శ్రీనివాస్ రెడ్డి సీఎం జగన్ అంటేనే మండి పడిపోతున్నారు. జగన్ సైతం బాలినేని వదులుకునేందుకు సిద్ధమని సంకేతాలు పంపుతున్నారు. ఎంపీ మాగుంట మరోసారి పార్లమెంట్ స్థానానికి పోటీ చేయాలంటే భారీ మొత్తంలో నగదు డిపాజిట్ చేయాల్సిందేనని తేల్చి చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి. ఆ వివాదం అలా ఉండగానే గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు బాంబు పేల్చారు. వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేయబోనని ప్రకటించారు. దీని వెనుక రెడ్డి సామాజిక వర్గం నేతలు ఉన్నారని ఆయన ఆక్రోశిస్తున్నారు. గత ఎన్నికల్లో గిద్దలూరు నుంచి పోటీ చేసిన రాంబాబుకు 81 వేల అత్యధిక మెజారిటీ లభించింది. 2009లో ప్రజారాజ్యం తరుపున పోటీ చేసిన ఆయన ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే వచ్చే ఎన్నికల్లో పోటీ చేయలేనని బహిరంగంగా ప్రకటించడం విశేషం. పార్టీలో రెడ్డి సామాజిక వర్గం నన్ను చాలా ఇబ్బందులు పెడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా పార్టీ నాయకులకు చెప్పిన పట్టించుకోలేదని ఆయన వాపోతున్నారు. అయితే ఆయన అస్త్ర సన్యాసం వెనుక మాగుంట శ్రీనివాసుల రెడ్డి కారణమని తెలుస్తోంది. మూడు దశాబ్దాలుగా మాగుంట కుటుంబం ప్రకాశం జిల్లా కు ఏం చేసిందని ప్రశ్నించడం ద్వారా అన్నా రాంబాబు గట్టి సంకేతాలే పంపారు. వచ్చే ఎన్నికల్లో మాగుంట ఎంపీగా పోటీ చేస్తే వ్యతిరేక ప్రచారం చేస్తానని కూడా తేల్చి చెప్పారు. గిద్దలూరు నుంచి బాలినేని శ్రీనివాస్ రెడ్డికి పోటీ చేయాలని జగన్ సూచించిన నేపథ్యంలోనే అన్నా రాంబాబు ఈ ప్రకటన చేసి ఉంటారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. అన్నా రాంబాబు తెలుగుదేశం పార్టీలోకి వెళ్లేందుకు ప్రయత్నాలు చేసుకుంటున్నారని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే తన అనుచరుల అభిప్రాయం అడిగినట్లు సమాచారం. అయితే టిడిపిలో చేరతానని చెప్పకుండా రిటైర్మెంట్ ప్రకటన వెనుక వైసిపి హై కమాండ్ ను ఇరుకున పెట్టేందుకే నన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఏ సామాజిక వర్గం అయితే తనను ఇబ్బంది పెడుతుందో.. అదే సామాజికవర్గాన్ని రాంబాబు టార్గెట్ చేయడం విశేషం. ప్రకాశం జిల్లాలో మారుతున్న రాజకీయ పరిణామాలు ఏమంత ఆశాజనకంగా లేకపోవడంతో జగన్ కీలక నిర్ణయాలు దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు అన్నా రాంబాబు వ్యాఖ్యల వెనుక వైవి సుబ్బారెడ్డి ఉన్నారన్న అనుమానాలు కూడా ఉన్నాయి. గత కొద్దిరోజులుగా బాలినేని శ్రీనివాస్ రెడ్డి, మాగుంట శ్రీనివాసుల రెడ్డి స్నేహంగా ఉన్నారు. వై వి సుబ్బారెడ్డి కి వ్యతిరేకంగా పావులు కదుపుతున్నారు. ఈ తరుణంలో అన్నా రాంబాబు హాట్ కామెంట్స్ చేయడం విశేషం. దీని వెనుక కచ్చితంగా వైవి సుబ్బారెడ్డి ఉన్నారని.. ఆయనే ఈ తరహా ప్రకటనలు చేయిస్తున్నారని ప్రకాశం వైసీపీ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. అయితే ఎలా తీసుకున్నా ప్రకాశం జిల్లా వైసీపీలో మాత్రం రోజురోజుకు వివాదాలు ముదురుతుండడం ఆ పార్టీకి మైనస్ గా మారనుంది. వచ్చే ఎన్నికల్లో విపక్షాలకు చేజేతుల అవకాశం ఇస్తున్నారని ప్రచారం జరుగుతోంది. దీనిపై హై కమాండ్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందో చూడాలి.

# సీనియర్లకు చంద్రబాబు షాక్..!



తిరుపతి, డిసెంబర్ 29, :వచ్చే ఎన్నికలు తెలుగుదేశం పార్టీకి ప్రతిష్టాత్మకం. ఒక విధంగా చెప్పాలంటే చావోరేవో లాంటివి. అందుకే చంద్రబాబు పవన్ కళ్యాణ్ తో చేతులు కలిపారు. జనసేన తో పొత్తు పెట్టుకున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి కలిసి వస్తుందని ఆశిస్తున్నారు. ఈ తరుణంలో కొన్ని సీట్లు త్యాగం చేయాల్సి ఉంటుందని భావిస్తున్నారు. అందుకే ఎన్నడూ లేని విధంగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా ఈసారి సీనియర్లకు షాక్ ఇచ్చారు. కుటుంబంలో ఒకరికి టికెట్ అని తేల్చి చెప్పారు. ఈ విషయంలో ఎర్రం నాయుడు వారసులకు మినహాయింపు ఇచ్చారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెనాయుడు, రామ్మోహన్ నాయుడులకు మినహాయింపు లభించడం విశేషం. జనసేనకు సీట్ల సర్దుబాటు చేయాల్సి ఉంటుంది. అటు బిజెపి వస్తే పార్లమెంట్ స్థానాలను కేటాయించాల్సి ఉంది. దీంతో వీలైనంతవరకూ టిక్కెట్ల విషయంలో పొదుపు పాటించాలని చూస్తున్నారు. గతం మాదిరిగా ఇంట్లో ఒకరిద్దరికీ సర్దుబాటు చేయాలంటే కుదరని పనిగా తేల్చి చెబుతున్నారు. ముందుగానే సీనియర్లను పిలిపించుకుని పరిస్థితి అర్థమయ్యేలా వివరిస్తున్నారు. కుటుంబానికి ఒక్క టికెట్ అని.. ఎక్కడ కావాలో తేల్చుకోవాలని సూచిస్తున్నారు. గతంలో మాదిరిగా ఉదారంగా వ్యవహరించే పరిస్థితి లేదని.. అర్థం చేసుకొని నడుచుకోవాలని చంద్రబాబు సూచిస్తుండడం విశేషం. రాయలసీమ జిల్లాలకు సంబంధించి ఎక్కువగా రాజకీయ కుటుంబాలు టికెట్లు ఆశిస్తున్నాయి. కర్నూలు జిల్లాలో కేఈ, కోట్ల కుటుంబాల విషయంలోనూ చంద్రబాబు స్పష్టత ఇచ్చినట్లు సమాచారం. గత ఎన్నికల్లో కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి కర్నూలు ఎంపీగా పోటీ చేశారు. ఆయన సతీమణి సుజాత ఆలూరు అసెంబ్లీ స్థానం నుంచి బరిలో దిగారు. ఇద్దరూ ఓడిపోయారు. సుజాత అదే అసెంబ్లీ స్థానానికి ఇన్చార్జిగా ఉన్నారు. ఈసారి కూడా రెండు స్థానాలు కావాలని కోట్ల కుటుంబీకులు కోరుతున్నారు. అయితే ఏదో ఒకచోట మాత్రమే టికెట్ ఇవ్వగలనని చంద్రబాబు తేల్చి చెప్పినట్లు తెలుస్తోంది. దీంతో కోట్ల కుటుంబం డోన్ నియోజకవర్గంలో బరిలో దిగితే మంచి ఫలితం ఉంటుందని టిడిపి నేతలు భావిస్తున్నారు. మాజీ మంత్రి కేఈ కృష్ణమూర్తి కుటుంబం నుంచి ఆయన కుమారుడు శ్యాంబాబు పత్తికొండ ఇన్చార్జిగా ఉన్నారు. అదే కుటుంబం నుంచి కేఈ తమ్ముడు ప్రభాకర్ కూడా సీటు ఆశిస్తున్నారు. అయితే ఒక్క టికెట్ ఇవ్వగలనని కేఈ కుటుంబానికి చంద్రబాబు చెప్పినట్లు సమాచారం. కృష్ణమూర్తి మాత్రం కుమారుడు శ్యామ్ వైపు మొగ్గు చూపారని ప్రచారం జరుగుతోంది. అనంతపురం జిల్లాలో పరిటాల కుటుంబానికి సైతం ఒకే టికెట్ ఇవ్వనున్నట్లు చంద్రబాబు తేల్చినట్లు సమాచారం. పరిటాల సునీత రాప్తాడు ఇన్చార్జిగా, ఆమె కుమారుడు శ్రీరామ్ ధర్మవరం ఇన్చార్జిగా ఉన్నారు. ఇద్దరిలో ఒకరికి టికెట్ ఇస్తానని చంద్రబాబు తేల్చగా.. ఏదో ఒక నిర్ణయం తీసుకొని చెబుతామని పరిటాల కుటుంబం బదులిచ్చినట్లు తెలుస్తోంది. మరోవైపు శ్రీకాకుళం జిల్లాలో కింజరాపు కుటుంబం నుంచి ఇద్దరు నేతలు ఉన్నారు. ఎర్రన్న సోదరుడు అచ్చన్న ఎమ్మెల్యే గాను, కుమారుడు రామ్మోహన్ నాయుడు ఎంపీ గాను ఉన్నారు. గత ఎన్నికల్లో అంతటి ప్రభంజనంలో సైతం ఇద్దరూ గెలుపొందారు. అందుకే అక్కడ రాజకీయ సమీకరణలను అనుసరించి వారికి మినహాయింపు ఇచ్చినట్లు తెలుస్తోంది. మొత్తానికి అయితే ఎటువంటి మొహమాటలకు పోకుండా ముందుగానే చంద్రబాబు సీనియర్లకు తేల్చి చెప్పడం విశేషం.

# విశాఖలో ఆ ముగ్గురు అవుట్?

విశాఖపట్టణం, డిసెంబర్ 28, :విశాఖ జిల్లా పై జగన్ ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. అక్కడ మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో బలమైన అభ్యర్థులను బరిలోదించాలని చూస్తున్నారు. జిల్లాలో పార్టీ అధ్యక్షుడిగా ఉన్న పంచకర్ల రమేష్ బాబు జనసేనలో చేరారు. తాజాగా ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ సైతం అదే పని చేశారు. ఇది ఒక రకంగా వైసిపికి షాకింగ్ పరిణామమే. అందుకే వచ్చే ఎన్నికల్లో అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని జగన్ చూస్తున్నారు. భారీగా అభ్యర్థుల మార్పునకు శ్రీకారం చుడతారని ప్రచారం జరుగుతోంది. సరిగ్గా ఇటువంటి పరిస్థితుల్లోనే ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి ముగ్గురు సిట్టింగులకు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఫోన్ రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. వీరి మార్పు తప్పదని ప్రచారం జరుగుతోంది. విశాఖ దక్షిణం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు లకు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి పిలుపు వచ్చింది. దీంతో వారు బయలుదేరి వెళ్లారు. దీంతో రకరకాల చర్చ జరుగుతోంది. ఈ ముగ్గురు నియోజకవర్గాల్లో ఏమైనా మార్పులు ఉంటాయా? స్థాన చలనం ఉంటుందా? లేకుంటే పక్కన పడేస్తారా? అన్న టాక్ నడుస్తోంది. ఈ మూడు చోట్ల పార్టీ బలహీనంగా ఉన్నట్లు సర్వే నివేదికలు తేల్చి చెబుతున్నాయి. ముగ్గురు సిట్టింగులపై ప్రతికూల ఫలితాలు వచ్చినట్లు తేలడంతో.. జగన్ వారిని పిలిపించి మాట్లాడినట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో విశాఖ దక్షిణ నియోజకవర్గం నుంచి టిడిపి తరపున పోటీ చేసిన వాసుపల్లి గణేష్ కుమార్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఎన్నికల అనంతరం వైసీపీలోకి ఫిరాయించారు. అప్పట్లో టికెట్ హామీతోనే పార్టీలో చేర్చుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఆయన పనితీరుపై వైసీపీలో పెద్దగా సంతృప్తి కనిపించడం లేదు. అందుకే ఆయనను పక్కన పెడతారని.. ఆయన స్థానంలో కోలా గురువులు కానీ.. సీతం రాజు సుధాకర్ కానీ పోటీ చేస్తారని టాక్ నడుస్తోంది. ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కి ఈసారి స్థానచలనం తప్పదని టాక్ నడుస్తోంది. ఆయన కాపు సామాజిక వర్గానికి చెందిన నేత. అనకాపల్లి పార్లమెంట్ స్థానం పరిధి లో కాపుల సంఖ్య అధికం. అందుకే ఈసారి ఆయన ఎంపీగా పోటీ చేయించి.. చోడవరం అసెంబ్లీ స్థానానికి కొత్త అభ్యర్థిని తెస్తారని టాక్ నడుస్తోంది. అయితే ఎంపీగా పోటీ చేయడానికి ధర్మ శ్రీ విముఖత చూపుతున్నట్లు తెలుస్తోంది. పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు సైతం తప్పిస్తారని ప్రచారం జరుగుతోంది. ఆయన పనితీరుపై వైసీపీలోనే వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. నాలుగు మండలాల్లో సొంత పార్టీ శ్రేణులు వ్యతిరేకిస్తున్నాయి. ఆయన స్థానంలో మాజీ ఎమ్మెల్యే చంగల వెంకట్రావుకు ఇసారెడ్డి టికెట్ ఖాయమని ప్రచారం జరుగుతోంది. మరోవైపు బాబురావును రాజ్యసభ సభ్యుడిగా ఎంపిక చేస్తారని కూడా ఒక టాక్ నడుస్తోంది. మొత్తానికైతే విశాఖలో పెను మార్పులకు జగన్ శ్రీకారం చుట్టారు. వాటి పర్యవసానాలు ఎలా ఉంటాయో చూడాలి.

# ఒక కుటుంబానికి ఒక టిక్కెట్

అనంతపురం, డిసెంబర్ 29, :తెలుగుదేశం పార్టీలో టిక్కెట్ల కసరత్తు జరుగుతోంది. ఈ సందర్భంగా ఒక కుటుంబానికి ఒకే టిక్కెట్ ఇవ్వాలన్న ప్రతిపాదన తెరపైకి వచ్చింది. ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారని ఒక్క అచ్చెన్నాయుడు, రామ్మోహన్ నాయుడులకు మాత్రమే మినహాయింపు ఇస్తారని మిగతా ఎవరికైనా ఒకే ఫ్యామిలీకి ఒక్క టిక్కెట్ మాత్రమేనని తేల్చి చెప్పారని అంటున్నారు. ఎవరికి టిక్కెట్ కావాలో నిర్ణయించుకోవాలని ఆయన కుటుంబాలుకు సందేశం పంపినట్లుగా చెబుతున్నారు. ప్రస్తుతం ఈ అంశ టీడీపీలో హాట్ టాపిక్ అవుతోంది. తెలుగుదేశం పార్టీలో కొన్ని జిల్లాల్లో కొన్ని కుటుంబాలు సుదీర్ఘ కాలంగా ఉంటున్నాయి. అలాంటి కుటుంబాల్లో ఇద్దరు మగ్గురు ప్రజాప్రతినిధులు ఉంటున్నారు. కింజరాపు కుటుంబం నుంచి అచ్చెన్నాయుడు, రామ్మోహన్ నాయుడు టీడీపీలో కీలక పొజిషన్లలో ఉన్నారు. రామ్మోహన్ నాయుడు సోదరి ఆదిరెడ్డి భవాని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యేగా ఉన్నారు. అయితే ఆమెకు అవకాశం కింజరాపు కుటుంబం ద్వారా కాకుండా .. ఆమె భర్త తరపు కుటుంబం నుంచి వచ్చింది. అందుకే.. ఆమెను వేరే కుటుంబంగా పరిగణనలోకి తీసుకున్నా కింజరాపు కుటుంబం నుంచి బాబాయ్, అబ్బాయలకు తప్పనిసరిగా అవకాశం ఇవ్వాల్సిందే. అందుకే వీరిద్దరికీ మినహాయింపు ఇస్తామని హైకమాండ్ చెప్పినట్లు?గ తెలుస్తోంది. రాయలసీమలోనే ఎక్కువగా కీలక నేతలు ఉన్న కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయి. కర్నూలులో కోట్ల కుటుంబం టీడీపీలో ఉంది. కోట్ల విజయభాస్కర్ రెడ్డి లేదా కోట్ల సుజాతమ్మల్లో ఒకరికి సీటిస్తామని చెప్పినట్లుగా తెలుస్తోంది. గత ఎన్నికల్లో వీరిద్దరూ పోటీ చేశారు. ఇద్దరూ ఓడిపోయారు. అలాగే కేఈ కృష్ణ మూర్తి కుటుంబం కూడా రెండు స్థానాలను ఆశిస్తోంది. వారికి కూడా ఒక్కటే ఆఫర్ ఇచ్చారు. ఏ సీటులో పోటీ చేయాలనుకుంటున్నారో మీరే నిర్ణయించుకోవాలని సందేశం పంపారు. ఇక అనంతపురం జిల్లాలో పరిటాల ఫ్యామిలీ రెండు నియోజకవర్గాలకు ఇంచార్జులుగా ఉన్నారు. గత ఎన్నికల్లో రాప్తాడు నుంచి పరిటాల శ్రీరామ్ పోటీ చేసి పరాజయం పాలయ్యారు. తర్వాత పరిటాల సునీత రాప్తాడుకు, ధర్మవరంకు పరిటాల సునీత ఇంచార్జులుగా వ్యవహరిస్తున్నారు. వీరిద్దరిలోనూ ఒకరికే సీటిస్తారన్న ప్రచారం జరుగుతోంది. ఇక అనంతపురంలోనే జేసీ కుటుంబం నంచి ఇద్దరు టిక్కెట్ రేసులో ఉన్నారు. నిజానికి ఆ కుటుంబం నుంచి ముగ్గురు రేసులో ఉన్నారు. జేసీ ప్రభాకర్ రెడ్డి కుమారుడు, జేసీ దివాకర్ రెడ్డి కుమారుడితో పాటు .. సమీప బంధువు దీపక్ రెడ్డికి కూడా టిక్కెట్ అడుగుతున్నారు. ఈ సీనియర్ నేతలకు పార్టీ హైకమాండ్ ఎలా బుజ్జగిస్తుందన్నది ఆసక్తికరం. మరో వైపు టీడీపీ అధినేత ఫ్యామిలీ నుంచి ముగ్గురు పోటీ చేయడం ఖాయమయింది. చంద్రబాబు కుప్పంలో పోటీ చేస్తారు. బాలకృష్ణ హిందూపురంలో పోటీ చేస్తారు. నారా లోకేష్ మంగళగరిలో పోటీ చేస్తారు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ చంద్రబాబు ఫ్యామిలీ నుంచి ఒకరు పోటీ చేసే అవకాశం ఉంది. విశాఖ నుంచి పోటీ చేసేందుకు గత ఎన్నికల్లో కొద్ది తేడాతో ఓడిపోయిన బాలకృష్ణ అల్లుడు భరత్ రెడీగా ఉన్నారు. ఆయన నియోజకవర్గంలో పని చేసుకుంటున్నారు. అయితే టిక్కెట్లు వద్దనుకున్న వారికి నచ్చ చెప్పడానికి ఇలాంటి కారణం వెదుక్కుంటున్నారు కానీ.. గెలిచే అభ్యర్థిగా భావిస్తే... టిక్కెట్లు ఇస్తారని టీడీపీ నేతలు చెబుతున్నారు. కుటుంబంలో ఒక్కరికే అనే నిబంధన చూపించి.. గెలిచే వారికి టిక్కెట్లు నిరాకరించరని చెబుతున్నారు.

# కుప్పం నుంచి వైసీపీ రెబల్...

తిరుపతి, డిసెంబర్ 29,:కుప్పం.. టీడీపీ అధినేత చంద్రబాబు సొంత నియోజకవర్గమైన ఈ ప్రాంతానిది ఏపీ రాజకీయాల్లో ప్రత్యేక స్థానం. దీనిపై ఈసారి వైసీపీ కూడా ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. సీఎం జగన్ 'వై నాట్ 175' నినాదంతో ముందుకెళ్తున్నారు. అందుకు అనుగుణంగా మంత్రులు, నేతలు, పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తున్నారు. అయితే, తాజాగా, కుప్పంలో అధికార, ప్రతిపక్ష పార్టీలకు ఓ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ షాకిచ్చారు. రాబోయే ఎన్నికల్లో కుప్పం వైసీపీలో రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తానంటూ ముందుకొచ్చారు నీలిమా జగదీష్ . ప్రచారం సైతం మొదలుపెట్టి నియోజకవర్గంలో ప్రజలతో మమేకమవుతున్నారు. అధికార వైసీపీకి చెందిన మొరసనపల్లె సర్పంచ్ జగదీష్ భార్య నీలిమ. కుప్పం అసెంబ్లీ స్థానంలో ఒక్క మహిళ కూడా ఎమ్మెల్యేగా స్థానం కల్పింలేదని, స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజలకు సేవ చేయడానికే ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని నీలిమ స్పష్టం చేస్తున్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలపై విమర్శలు చేస్తూ పోటీకి సై అంటూ ముందుకొచ్చారు. ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపిస్తే సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇస్తున్నారు. చంద్రబాబు పర్యటన నేపథ్యంలో ఇక్కడ నీలిమ ప్రచారం సర్వత్రా చర్చనీయాంశమైంది. మరోవైపు, కుప్పంలో రాబోయే ఎన్నికల్లో చంద్రబాబును ఓడించడమే లక్ష్యంగా అధికార పార్టీ ప్రత్యేక వ్యూహాలతో ముందుకెళ్తోంది. ఈ క్రమంలో ఒక్కో కులం నుంచి ఒక్కో అభ్యర్థిని రెబల్ అభ్యర్థులుగా నిలబెట్టాలని అధికార పార్టీ ప్లాన్ చేసినట్లు సమాచారం. రాబోయే ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గంలో తనను గెలిపిస్తే సాఫ్ట్ వేర్ కంపెనీని తీసుకొస్తానని నీలిమ తెలిపారు. ప్రజా సేవే లక్ష్యంగా ఎన్నికల బరిలో నిలిచినట్లు చెప్పారు. కుప్పం ప్రజలను అధికార, ప్రతిపక్ష పార్టీలు ఇంకెన్నాళ్లు మోసం చేస్తారని నిలదీశారు. 14 ఏళ్లు సీఎంగా, 35 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉన్న చంద్రబాబు కుప్పం ప్రజలకు ఏం చేశారని ప్రశ్నించారు.?. గత నాలుగున్నరేళ్లుగా ఎమ్మెల్సీ భరత్ కుప్పం ప్రజలకు ఏం చేశారో చెప్పాలని సవాల్ విసిరారు. ఇక్కడ ఇసుక, గ్రానైట్ దోచుకునేందుకే అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు చూస్తున్నారని, ఒక్క షర్ట్, ఫ్యాంట్ వేసుకుని వచ్చి ఈ రోజు రూ.2 వేల కోట్లు దోచుకుంటున్నారని ఆరోపించారు. అధికార పార్టీ నాయకులు కుప్పంలో అరాచకలు, దౌర్జాన్యాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇక్కడి ప్రజలు తమ కడుపు నింపుకోవడానికి పొట్ట చేతబట్టి బెంగుళూరుకు కూలీ పనులకు వెళ్తున్నారని, చంద్రబాబు హయాంలో కానీ, జగన్ హయాంలో కానీ కుప్పం ప్రజలకు న్యాయం జరగలేదని అన్నారు. కుప్పం ప్రజలు ఈసారి ఎన్నికల్లో ఆలోచించి తనకు ఎమ్మెల్యేగా ఒక అవకాశం కల్పించాలని నీలిమ కోరారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని తనను గెలిపించాలంటూ అభ్యర్థిస్తున్నారు.



## కుప్పం చేరుకున్న చంద్రబాబు

**మూడు రోజులపాటు పర్యటన**

కుప్పం, ప్రజాపాలన ప్రతినిధి:కుప్పం టీడీపీ కార్యాలయంలో తన చాంబర్ లోకి వెళ్లే ముందు పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు వెంకటేశ్వర స్వామి పటానికి పూజలు చేశారు. అనంతరం తన చాంబర్ లోకి వెళ్లారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు చంద్రబాబును సత్కరించారు. కుప్పం పర్యటనకు వచ్చిన చంద్రబాబు కుప్పం పట్టణంలో జనసేన పార్టీ కార్యాలయంలోకి వెళ్లారు. జనసేన పార్టీ కార్యకర్తల కోరిక మేరకు చంద్రబాబు 21వ వార్డులో ఉన్న జనసేన పార్టీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జనసేన కార్యకర్తలు చంద్రబాబుకు శాలువా కప్పి, పూల బొకే ఇచ్చి సత్కరించారు.

## ఎన్నికలకు పాఠశాలలను సిద్ధం చేయండి

అమరావతిప్రజాపాలన ప్రతినిధి:సాధారణ ఎన్నికల కోసం పాఠశాలలను సిద్ధం చేయాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. పోలింగ్ జరిగే స్కూల్స్ లో వసతులు కల్పించాలని ఆదేశించి, స్కూల్ మెయింటెనెన్సు ఫండ్(ఎంఓఈ) తో పోలింగ్ రోజు అవసరమైన వసతులు కల్పించాలని సూచించింది. జనవరి 31 లోగా పాఠశాలలను సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి.

## ఇద్దరు యువకులు దుర్మరణం

డోన్ : ప్యాపిలి మండలం లోని పిఆర్ పల్లి గ్రామం దగ్గర జరిగిన సంఘటనలో వైసీపీ వారి పబ్లిసిటీ కి సంబంధించిన ఫ్లెక్సీలు కట్టే కార్మికులు యువకులు ఇద్దరు దుర్మరణం పాలయ్యారు. ఒకరు అక్కడే చనిపోగా మరొకరు హాస్పిటల్ లో చనిపోయారు వీరిలో ఒకరు మైనర్ అని తెలుస్తుంది. ప్యాపిలి మండలం పి ఆర్ పల్లె గ్రామం వద్ద ఫ్లెక్సీలు గ్రామ గ్రామానికి కట్టుకుంటూ వెళ్లే వాహనం వెనుక భాగంలో కూర్చున్న యువకులపై ఫ్లెక్సీలు పడటంతో వాహనం నుండి క్రిందపడి యువకులు చనిపోయారు. .

## రెండుకేసుల్లో గంజాయి స్వాధీనం.. ఐదుగురు అరెస్టు

చింతూరుప్రజాపాలన ప్రతినిధి: చింతూరు మండలం మోతుగూడెం లో 3 లక్షలు విలువచేసే గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. రెండు వేరువేరు కేసుల్లో 60 కేజీల గంజాయి సీజ్ చేసారు. ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసారు. మోతుగూడెం పోలీస్ స్టేషన్ చెక్పోస్ట్ వద్ద పోలీసులు వాహనాలు తనకి చేపట్టగా, రెండు వేరు వేరు కేసులలో కారు మరియు ద్విచక్ర వాహనంలో లో 3 లక్షలు విలువచేసే 60 కేజీల గంజాయిని అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నారు. ఈ గంజాయి సీలేరు దారకొండ నుండి విజయవాడ ఉత్తర ప్రదేశ్ తరలిస్తుండగా పట్టుకున్నామని, 5 గురు నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్ కి తరలించామని సబ్ ఇన్స్పెక్టర్ గోపాలరావు తెలిపారు.

## టీడీపీ అధినేత చంద్రబాబు బహిరంగ సభల షెడ్యూల్ విడుదల

అమరావతిప్రజాపాలన ప్రతినిధి: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుజనవరి 5 నుంచి 29 వరకు బహిరంగ సభలలో పాల్గొంటున్నారు. 25 పార్లమెంటు స్థానాల్లో 25 బహిరంగ సభలకు టీడీపీ ప్లాన్ చేసింది. ప్రతి బహిరంగ సభకు లక్ష మంది హాజరయ్యేలా టీడీపీ ప్రణాళిక రూపొందించింది. జనవరి 5 న ఒంగోలు పరిధి లోని కనిగిరి లో బహిరంగ సభ వుంటుంది. జనవరి 7 న తిరువూరు, ఆచంట, జనవరి 9 న వెంకటగిరి, ఆళ్లగడ్డ, జనవరి 10 న పెద్దాపురం, టెక్కలి, జనవరి 11 నరసరావుపేట లో బహిరంగ సభలు నిర్వహిస్తారు. జనవరి 29 నాటికి 25 సభలు పూర్తి చేసేలా రూట్ మ్యాప్ పై కసరత్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలోఒకరుమృతి..నలుగురికి గాయాలు

ఏలూరు ప్రజాపాలన ప్రతినిధి :తూర్పు గోదావరి జిల్లా నల్లజర్ల మండలం అచ్చన్నపాలెం సమీపంలో జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. విజయవాడ నడిచి వెళుతున్న భవానీల బృందంపై లారీ దూసుకు వెళ్లింది. ఘటనలో ఒకరు మృతి చెందగా నలుగురు భవానీలకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఇద్దరి పరిస్థితి విషమంగా వుంది. వారిని 108 అంబులెన్స్ లో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.బాధితులు విశాఖ జిల్లా ఎలమంచిలి మండలం కొక్కిరాపల్లి గ్రామం నుంచి విజయవాడకు నడిచి వెళుతున్నారు. మృతుడు గొర్రెల నాని (28)గా గుర్తించారు. నల్లజర్ల పోలీసులు విచారణచేస్తున్నారు.

## ఆదర్శనగర్ లో తెదేపా భవిష్యత్తు గ్యారంటీ



నరసాపురం, డిసెంబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం శుక్రవారం పట్టణంలోని 38వ బూత్ పరిధిలో ఆదర్శనగర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొని ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన మేనిఫెస్టోలోని భవిష్యతుకు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు. రానున్న ఎన్నికలలో ప్రజలు తెలుగుదేశం పార్టీకి ఘనవిజయం చేకూర్చాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాదికార కమిటీ కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొల్లు పెద్దిరాజు, మండల అధ్యక్షుడు వాతాడి ఉమా మహేశ్వరరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పొన్నాల నాగబాబు, జనసేన జిల్లా కార్యదర్శి గంటా కృష్ణ, యూనిట్ ఇంచార్జి మాఊరి ఆనంద్, 38వ భూత్ కన్వీనర్ పరువు బుజ్జిబాబు, బండారు ప్రసాద్, 39వ బూత్ కన్వీనర్ పట్టా మోహన్, నక్కిన హరి, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ, వైసీపీల్లో వింత పరిస్థితి

# సెకండ్ లీడర్స్..రెబల్

విజయవాడ, డిసెంబర్ 29, :గెలుపే లక్ష్యంగా పావులు కదువుతున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ అధిష్ఠానం తీసుకుంటున్న నిర్ణయాలు ఆశావాహుల్లో సరికొత్త ఆశలు రేకెత్తిస్తున్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యేల పనితీరును సర్వేల ద్వారా తెలుసుకుంటూ అవసరమైతే వారిని మార్చేందుకు కూడా వెనుకాడటం లేదు. నేరుగా వారికే మార్పు తప్పదని తేల్చి చెప్పేస్తోంది. ఈ న్యూస్ తెలుసుకుంటున్న ద్వితీయ శ్రేణి నేతలు రేసులో ఉండేందుకు తహతహలాడుతున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలకు సీట్ లేదనే చెప్పడంతో ఆయా నియోజకవర్గాల్లో ఆశావాహులు భారీగా పెరిగిపోతున్నారు. వీరిలో ద్వితీయ శ్రేణి నాయకులు ఎక్కువగా ఉంటున్నారు. ఇన్నాళ్లూ బలం అనుకొని నామినేటెడ్ పదవులకు రికమండ్ చేసిన సిట్టింగ్ ఎమ్మెల్యేకే పోటీ అవుతున్నారు. టికెట్ రేసులో నామినేటెడ్ పదవులు పొందిన



వారు, స్థానిక సంస్థల నుంచి ఎన్నికైన వారే అధికంగా ఉండడం సిట్టింగ్‌లకు పెద్ద తలనొప్పిగా మారిందట. పార్టీ బలోపేతాని వచ్చే ఎన్నికల్లో తన విజయం కోసం పని చేస్తారని అవకాశం కల్పిస్తే తమకే పోటీగా మారుతున్నారని నేతలు ఆగ్రహంతో ఉన్నారని టాక్. నమ్మి పదవులిస్తే వెన్నుపోటు పొడుస్తారా అంటూ ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ సతీష్‌కుమార్ ఐ. పోలవరం నాయకులపై మండి పడ్డారు. పేరు ప్రస్తావించకపోయినా ఈ వ్యాఖ్యలు చేసింది ఈ నియోజకవర్గానికి చెందిన ఏఎంసీ ఛైర్మన్, ఐ.పోలవరం జడ్పీటీసీని ఉద్దేశించి అని అందరికీ తెలిసిందే. రెండు రోజుల క్రితం ముమ్మిడివరం ఏఎంసీ ఛైర్మన్ శివరామకృష్ణ ముమ్మిడివరం నియోజకవర్గం నుంచి తాను పోటీకు సిద్ధం అని కామెంట్ చేశారు. ఐ.పోలవరం జడ్పీటీసీ కూడా పోటీకి సిద్ధమని సంకేతాలిస్తున్నారు. అందుకే ఎమ్మెల్యే పొన్నాడ అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది. సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టిక్కెట్లు దక్కవన్న సంకేతాలతో ద్వితీయ శ్రేణి నేతలు అవకాశం కల్పిస్తే సిద్ధమన్న అంటున్నారు. ఇప్పటికే తమ అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలంటూ పార్టీ అధిష్ఠానం వద్ద రాయబారాలు నెరుపుతున్నారు. పి.గన్నవరం నియోజకవర్గం నుంచి అయినవిల్లి జడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాస్‌తోపాటు మరికొందరు పోటీకి సిద్ధమని చెప్పేశారట. అమలాపురం నియోజకవర్గంలోనూ పలువురు నేతలు తాడేపల్లికి క్యూ కడుతున్నారు. ఇప్పటికే అమలాపురంలో ముగ్గురు నేతలు అవకాశం కల్పిస్తే పోటీ చేసేందుకు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నామన్న సంకేతాలు పంపించారట. వైసీపీలోనే కాదు టీడీపీలో కూడా ద్వితీయశ్రేణి నాయకత్వం టిక్కెట్టు కోసం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. నియోజకవర్గ ఇంచార్జ్‌లుగా వ్యవహరిస్తున్న టీడీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు తలలు పట్టుకుంటున్నారట. పార్టీ అవకాశం ఇస్తే పోటీలో ఉంటామని బహిరంగంగా ప్రకటించడం, వారికి అనుకూలంగా పార్టీ క్యాడర్‌లోను చీలిక రావడం తలనొప్పిగా మారిందట. అమలాపురం నియోజకవర్గంలో ఇంచార్జ్‌గా అయితాబత్తుల ఆనందరావు వ్యవహరిస్తున్నారు. ఇక్కడ టీడీపీ నుంచి ఆశావాహులు సంఖ్య బలంగానే కనిపిస్తోంది.. నలుగురు నాయకులు పోటీకి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. పి.గన్నవరం నియోజకవర్గంలో ఇంచార్జ్‌గా హరీష్‌మాధూర్ ఉన్నారు. ఇక్కడి నుంచి ముగ్గురు రెడీ అంటున్నారు. ముమ్మిడివరం కాకినాడ రూరల్ నుంచి ద్వితీయశ్రేణి నాయకులు పోటీకి సిగ్నల్ ఇస్తున్నారు. ఇలా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో దాదాపు 10 నియోజకవర్గాల్లో ద్వితీయశ్రేణి నాయకత్వం బరిలో నిలిచేందుకు కాలు దువ్వుతోంది.

# ఈ సారి 60 కొత్త ముఖాలు...

విజయవాడ, డిసెంబర్ 29, :ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికల కోసం అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపికపై సీఎం జగన్ కసరత్తు వేగవంతం చేసారు.సుమారు 60 స్థానాలకు కొత్త ముఖాలు రానున్నాయి. ఇప్పటికే పలు స్థానాలకు ఇంచార్జిలు మార్పు చేసిన వైసీపీ అధినేత.. మరిన్ని స్థానాలకు ఇంచార్జిలు ప్రకటించే దిశగా కసరత్తు చేస్తున్నారు. పార్టీ రీజినల్ కోఆర్డినేటర్లతో సమావేశంలో సీట్ల ప్రకటనపై కీలక నిర్ణయం తీసుకున్నారు వైసీపీ అధినేత వచ్చే ఎన్నికల కోసం అభ్యర్థుల ఎంపిక పై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టారు సీఎం జగన్. ఇప్పటికే 11 స్థానాలకు ఇంచార్జిల మార్పుతో మొదటి జాబితా ప్రకటించిన వైసీపీ అధిష్టానం. మలివిడత జాబితా కోసం కసరత్తు చేస్తోంది.మొదటి లిస్ట్ తర్వాత ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాతో పాటు రాయలసీమకు చెందని పలువురు ఎమ్మెల్యేలతో వన్ టూ వన్ సమావేశమయ్యారు సీఎం జగన్. సీటు ఎందుకు ఇవ్వలేకపోతున్నదనే దానిపై సర్వే నివేదికలను అభ్యర్థుల ముందుంచారు. పార్టీ అధికారంలోకి రాగానే సీటు కోల్పోయిన వారందరినీ ఆదుకుంటామని చెప్పుకొస్తున్నారు. వారం క్రితమే రెండో లిస్ట్ విడుదల అవుతుందని అందరూ భావించినప్పటికీ కాస్త ఆలస్యం అయింది. తాజాగా బుధవారం తాడేపల్లి కేంద్రంగా కీలక సమావేశాలు జరిగాయి. నిన్న ఉదయం నుంచి సాయంత్రం వరకూ అభ్యర్థుల ఎంపికపైనే సీఎం ఫోకస్ పెట్టారు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర రాయలసీమకు చెందిన ఎమ్మెల్యేలు సీఎం క్యాంప్ కార్యాలయానికి వచ్చారు.ఇలా క్యాంప్ ఆఫీస్ కి వచ్చిన వారిలో చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్, విశాఖ సౌత్ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్,కొట్టు సత్యనారాయణ, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, పెనుకొండ ఎమ్మెల్యే శంకర నారాయణ, కదిరి ఎమ్మెల్యే సిద్దా రెడ్డితో పాటు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ఉషశ్రీ చరణ్ ఉన్నారు. సీఎం నిర్ణయం ఎలా ఉన్నా పార్టీ గెలుపుకోసం పనిచేస్తామని ఎమ్మెల్యేలు చెబుతున్నారు. తాను మాత్రం నియోజకవర్గం అభివృద్ధి పై చర్చించేందుకే క్యాంప్ ఆఫీస్ కు వచ్చానన్నారు ధర్మశ్రీ.. తనకు చోడవరం టిక్కెట్ వస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పుకొచ్చారు.సీఎం క్యాంప్ ఆఫీస్ లు ఎమ్మెల్యే లు క్యూ కడుతుండగా మరోవైపు ప్రకాశం జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డితో ఆ జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు సమావేశమయ్యారు. మంత్రి సురేష్, ఎమ్మెల్యే బాలినేని, ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి ఉన్నారు. కొండెపి సీటు అంశంపై చర్చించినట్లు తెలిసింది. ఇక సాయంత్రం పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ లతో సీఎం జగన్ సమావేశమయ్యారు. వచ్చే నెలలో అమలు చేసే కీలక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలని దానిపై దిశానిర్దేశం చేసినట్లు సజ్జల చెప్పారు.పార్టీ అభ్యర్థుల ఎంపికపైనా చర్చించినట్లు



సజ్జల తెలిపారు. జిల్లాలవారీగా మార్పులు, చేర్పులపై సీఎం జగన్ వారికి దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది. ఎవరెవరికి సీట్లు ఇవ్వడం లేదనే విషయాన్ని రీజినల్ కోఆర్డినేటర్ల వద్ద చర్చించినట్లు సమాచారం. మరో రెండు రోజుల్లో 60 సీట్లకు అభ్యర్థుల ఎంపిక పై ప్రకటన రానుంది. జనవరి ఒకటి నుంచి ప్రారంభించే పెన్షన్ల పెంపు కార్యక్రమంలో కొత్త ఇంఛార్జ్‌లు పాల్గొనేలా సీఎం ముందుకెళు_న్నారు.

# గెలిచే అవకాశం లేని వారికి నో టిక్కెట్లు

విజయవాడ, డిసెంబర్ 29, :ఏపీలో అధికార వైఎస్సార్సీపీలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు సాధారణ ప్రజానీకంలో సైతం ఆసక్తి కలిగిస్తున్నాయి. పలు నియోజక వర్గాల్లో అభ్యర్థుల మార్పు, స్థాన చలనం, కొత్తవారికి సీట్లు అంటూ పూటకో ప్రచారం జరగడం అందరినీ ఆకర్షిస్తోంది. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో రికార్డు స్థాయిలో 151మంది ఎమ్మెల్యేలు వైసీపీ నుంచి గెలిచారు. నాలుగున్నరేళ్ల తర్వాత వారిలో మూడో వంతు మందికి ఖచ్చితంగా స్థాన చలనం, సీటు దక్కకపోవడం వంటి కష్టాలు ఎదురయ్యాయి. దీనికి ఎమ్మెల్యేల స్వీయ తప్పిదాలే కారణంగా కనిపిస్తోంది.అసంతృప్తి ఎదుర్కొంటున్న ప్రజా ప్రతినిధుల్లో చాలా మంది అధికారంలో ఉన్న నాలుగేళ్లలో ఏ మాత్రం పట్టించుకోకపోవడం ప్రధాన సమస్యగా మారింది. దీనికి తోడు ఎవరికి వారు సొంతంగా అనుచరుల్ని ఏర్పాటు చేసుకుని అందినకాడికి సంపాదించుకునే పనిలో నిమగ్నమై నియోజక వర్గాలను పట్టించుకోవడం



మానేశారు. ప్రధానం పట్టణ ప్రాంతాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున అసంతృప్తి మూటగట్టుకున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలు అసంతృప్తి ఎదుర్కొంటున్న నియోజక వర్గాల్లో సమస్యలు ఒకే తరహాలో ఉంటున్నాయి.గ్రామాలు, పట్టణాల్లో అభివృద్ధి లేకపోవడం, సంక్షేమ పథకాలకు మాత్రమే పరిమితం కావడం, రోడ్లు, డ్రెయిన్లు, పారిశుధ్యం, తాగునీరు వంటి కనీస సౌకర్యాల విషయంలో ఎమ్మెల్యేలు శ్రద్ధ తీసుకోకపోవడం వారికి శాపాలుగా మారాయి.పట్టణ ప్రాంతాల్లో అయితే ఎమ్మెల్యేలు నియోజక వర్గాలను తమ సామంత రాజ్యాలుగా భావించారు. టౌన్‌ప్లానింగ్, మునిసిపాలిటీలు, కార్పొరేషన్ అనుమతులతో సంబంధం లేకుండా సొంత ఇల్లు కట్టుకోవాలంటే ఎమ్మెల్యే అనుచరులకు కప్పం కట్టుకోవాల్సిన పరిస్థితులు కల్పించారు. ప్రైవేట్ సైన్యాలను ఏర్పాటు చేసుకుని అందినంత వసూలు చేశారు. మునిసిపల్ కార్పొరేషన్లు, మునిసిపాలిటీల్లో మధ్య తరగతి ప్రజలు ఇల్లు కట్టుకోవాలంటే భయపడే పరిస్థితులు కల్పించారు. ఇంటి ముందు నిర్మాణ సామాగ్రి కనిపిస్తే బలవంతపు వసూళ్లు సాధారణం అయిపోయాయి.ఎమ్మెల్యేలకు కీలక అనుచరులుగా ఉన్న కార్పొరేటర్లు వారి చెప్పు చేతల్లో ఉండే చోటా నాయకులతో ఈ వసూళ్ల దందా నడిపించారు. ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్లలో ఎమ్మెల్యేలను పూర్తి స్థాయిలో అదుపాజ్ఞల్లో ఉంచారు. వాలంటీర్లతో కూడిన సచివాలయ వ్యవస్థ, ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించడం వంటి కార్యక్రమాలకు తమ ప్రమేయం లేకుండా పోతోందని చాలా మంది గగ్గోలు పెట్టారు. వాలంటీర్లను తమకు అనుసంధానించాలని ఒత్తిడి చేయడంతో చాలా చోట్ల ఎమ్మెల్యేల పతనం ప్రారంభమైంది.కోవిడ్ తర్వాత చాలా నియోజక వర్గాల్లో ప్రైవేట్ దందాలకు ప్రజాప్రతినిధులు తెరతీశారు. ఇక నామినేటెడ్ పోస్టుల్లో పార్టీ కోసం పనిచేసిన వారిని కాకుండా తమ అక్రమాలకు అండగా నిలిచే వారికి పెద్ద పీట వేశారు. చివరకు దేవాలయాల పాలకమండళ్లలో సైతం రౌడీషీటర్లు, క్రికెట్ బెట్టింగ్ నేరాలకు పాల్పడిన వారు, కాల్ మనీ వ్యాపారులకు కొంతమంది అవకాశం కల్పించారు. ఇలాంటి తప్పిదాలన్నీ ఎమ్మెల్యేలకు చుట్టుకున్నారు. ఎన్ని సర్వేలు చేసినా వారికి గెలిచే అవకాశాలు లేవని తేలడంతో కొత్త ముఖాలతో ఎన్నికలకు వెళ్లేందుకు వైసీపీ సిద్ధం అవుతోంది. 2019 ఎన్నికల్లో గెలిచిన వారిలో చాలా మంది ఎమ్మెల్యేలు స్థానికంగా బలం లేకపోయినా, వైసీపీ హవాలో గెలిచిన వారే కావడంతో ఈ సారి కూడా అలాంటి అదృష్టమే వరిస్తుందని వైసీపీ భావిస్తోంది. ఇది ఎంతమేరకు ఫలిస్తుందో చూడాలి. దీంతో పాటు సామాజిక సమీకరణలు, ఓటు బ్యాంకుల ఆధారంగా నియోజక వర్గాలకు అభ్యర్థులను ఖరారు చేస్తోంది. ఇదే విజయాన్ని చేకూరుస్తుందని వైసీపీ విశ్వాసంతో ఉంది.

